కేంద్ర ప్రభుత్వం: లియాఖత్ ప్రకటన 1-వ పేజీ

ఆంధ్రపత్రిక.

కలకత్తాలో తిరిగి అల్లరులు --1-వ పేజీ

316675

The Andhra Patrika, Madras. | Regd No. 1118. Vol. 33 MONDAY 28th October 1946 No. 175 వెల ఒకఅణా | Founder: K.Nageswara Rao.

తూర్పు బెంగాల్ సంక్షోభానికి లీగ్ ప్రోత్సాహం

కల్లోలితప్రాంతాల పర్యటించిన కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కిరాతులకు ప్రభుత్వ అధికారుల సహాయం

కలకత్తా, అక్టోబరు 26: "తూర్పుబంగాళములందు అల్లరులు జరిగిన ప్రాంతములలో శరణాగతుల పరిస్థితి అత్యంత విషమముగా నున్నది. చాంద్‌పూరు, కొమిల్లా, అగర్తాలా, లక్షామ్, ఆఖార్ క్యాంపులలో దాదాపు 50 వేల మంది శరణాగతులు చేరియున్నారు. ఆహారము, బట్టలు, మందులు కొరవగానున్నవి. శరణాగతుల ఆరోగ్యము కూడా బాగుగాలేదు. కొన్ని క్యాంపులలో బంకవిరేచనములు, నీటి విరేచనములు యిదివరకే ప్రారంభమైనవి. కలరా వచ్చునను భీతి యేర్పడియున్నది. దుండగీండ్ర బారినుండి తప్పించుకొన్నవారు రోగముల వాతబడు అవకాశము కలదు" అని తూర్పుబంగాళంలో రెండవసారి పర్యటించి నేడు కలకత్తా తిరిగివచ్చిన కాంగ్రెస్ మహానభాధ్యక్షుడు ఆచార్య కృపాలనీగారు పత్రికాప్రతినిధులతో చెప్పిరి.

ముస్లింలీగ్‌వారు ప్రత్యక్షంగా ప్రేరేపింపకపోయినా, ఆయా గ్రామాల్లోని లీగ్‌నాయకులు ఈ అత్యాచారములలో చేయిచేసుకొనినట్లు దాఖలాలున్నవని కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకటించెను.



తూర్పుబంగాళా సంక్షోభమునకు కారణము ఆర్థికపరిస్థితు లెంతమాత్రము కావు. ఇది కేవలము మతసంబంధమైనవి. ఒక పక్షమువారు చేసిన దుండగములైయున్నవి. కోపకారణ మెంతయున్నను బెంగాలీలు శాంతముగా నుండవలెనని, ప్రతీకారము చేయరాదని నేను విజ్ఞప్తి గావించుచున్నాను. శాంతి దళములవారు అల్లరులు జరుగుచున్న ప్రాంతములలో మూగరాదు. ఆ హింసలో నమ్మకము లేనప్పటికి దౌర్జన్య విరహితముగా ప్రవర్తింపవలెను. శాంతిసైనికులు అధికారుల అనుమతి గైకొని అల్లరులు జరుగుచున్న ప్రాంతములలోనికి బోయి, మజిస్ట్రరు నలుగురు ఒకజట్టుగ చేరి గ్రామప్రజలకు ధైర్యము కలిగించవలెను. సైన్యం మూలకముగా యిట్టి సంఘటనలు మరల జరుగవనునమ్మకము ప్రజలకు కలిగించుట ప్రథమ కర్తవ్యము; అత్యంత ప్రధానకర్తవ్యము. ఇట్టి భీభత్స నేర్పరుచుటకు పోలీసుదళములు, సైనికదళములు తగినంతగా నున్నట్లు కనబడదు. ఐనప్పటికి అదిచుంతయు యికమీదట ఆ ప్రాంతమునందలి మెజారిటీ సంఘమువారు చేయుదానిపై ఆధారపడియుండును." అని ఆచార్య కృపాలనీగారు చెప్పిరి.

ఆచార్యుని 14 నిర్ణయములు

తూర్పుబంగాళాలో రెండుసార్లు పర్యటించుటవల్ల 14 అంశములు తేలెనని, సాక్ష్యమిచ్చినవారిని బాధించరని హామీ యిచ్చినయెడల ఈ 14 అంశములను బుజువుచేయ పిలవగలని ఆచార్య కృపాలనీగారు చెప్పిరి. ఈ 14 అంశముల సారాంశము ఈ దిగువ పొందుపరుపబడినది.

ముందుగా యేర్పాట్లుచేసికొని, ముందుగా సన్నాహములు చేసికొని మెజారిటీ సంఘము మైనారిటీ సంఘముపై అత్యాచారములు గావించెను. ముస్లిమ్‌లీగువారు ప్రత్యక్షంగా ప్రేరేపింపక పోయినప్పటికి ఈ అత్యాచారములు బుద్ధిపూర్వకమైనవే. గ్రామములయందలి ప్రముఖులీగనాయకులు వానిలో చేయిచేసికొనిరని స్థానిక సాక్ష్యమువల్ల బుజువైనది.

అత్యాచారములు జరుగునని అధికారులకు ముందుగానే తెలియవచ్చెను.

మెజారిటీసంఘమునకు చెందిన కొందరు ఆఫీసర్లు సన్నాహములు జరుగుచుండగా చూచీచూడనట్లు ఊరకుండిరి. మరికొందరు ఈసన్నాహములకు ప్రోత్సాహ మొసంగిరి. మైనారిటీసంఘమునకు యెంతటి అపచారము జేసినను చర్యగైనబడదను నమ్మకము ప్రబలియుండెను.

మెజారిటీసంఘమువారు కొన్నిచందల మంది, కొన్నివేల కొన్నివేలమందిచేరి మైనారిటీసంఘమువారు నివసించు గ్రామములకు బోయి మొదట తమ రాజకీయపక్షమునకు, తరువాత కలకత్తా చిత్రవధలో చచ్చిన తమ సంఘీయులకు చందాలు కోరుచుండిరి. కొన్ని సమయములలో వారు 10 వేల రూపాయలవరకు చందాలు కోరుచుండిరి. చందాలు వసూలైనవిగాదట గూడ హిందువులు సురక్షితులు కాకుండిరి. ఆయుధాలే, లేదా యితరమూకలు అచ్చటికివచ్చి లూటీలు చేయుచుండిరి. ఇండ్లను తగలబెట్టుచుండిరి. అనేకమందిని ఒక్కుమ్మడిగా మతాంతరులను చేయుచుండిరి. ప్రతిఘటించినవారందరు చంపివేయబడిరి. మరణించినవారి సంఖ్య యెంతో యిదమిత్థముగా నిశ్చితము కాలేదు. నూరుమంది చనిపోయిరని ఒకఅధికారిచెప్పెను. 500 మంది చనిపోయిరని మరియొకడు చెప్పెను. నవఖాళీజిల్లా దత్తపారాలో నేమగావించిన విచారణవల్ల ఆఒక్కచోటనే 800 మంది చనిపోయినటు తెలిసినది.

హత్యలు, గృహదహనములు, లూటీలు తమమతములో కలుపుకొనుట మున్నగు అకార్యములు చేసినవారు ఆగ్రామవాసులో, లేక పరిసరగ్రామవాసులో యైయుండిరి. అత్యాచారములకు గురియైనవారు ఈ అకార్యములలో పాల్గొన్నవారిని గుర్తింపగలిగియుండిరి. వారిపేర్ల దీర్ఘపట్టికను వారు నాకిచ్చిరి. బలవంతంగా అనేకులకు వివాహములు చేసిరి. బలవంతంగా చాలామందిని యెత్తుకొనిపోయిరి.

తమయెడల మోటుగా ప్రవర్తించిరని కాందిశీక శిబిరములయందలి స్త్రీజనము శ్రీమతి సుచేతా కృపాలనీసతికి తెలిపిరి. స్త్రీలగాజులను పగులగొట్టిరి. వారికుంకుమబొట్టును తుడిచివేసిరి. ఒకచోట్ల దుండగీండ్రు స్త్రీలను క్రింద పడద్రోసి తమకాలివేళ్లతో కుంకుమబొట్టును తుడిచివేసిరి దుండగీండ్ర కౌపలాములకాలు గ్రామములోనికి వచ్చిపోయే మార్గములను బహుజాగ్రత్తగా కౌపలా కాయుచున్నారు. కొన్నిసమయములలో తమ మతము స్వీకరించినవారికి బయటికివెళ్లి తిరిగివచ్చు అనుమతి పత్రములిచ్చుచున్నారు. ఈ అనుమతి పత్రములను నేను చూచితిని. అనేకకుటుంబములలోని స్త్రీలు, పురుషులు, పిల్లలు కనబడుటలేదు. గ్రామ పోస్టాఫీసులు మూతపడియున్నవి.

అల్లరులు జరిగినప్పుడు పోలీసులు తమ పనులు చేయుట మానిరి. ఇప్పుడు వారు కౌపలాపనులు మాత్రము చేయుచున్నారు. ఆత్మరక్షణకు తప్ప మరెందుకు కాల్చరాదని తమకు ఉత్తరువులు జారీయైనట్లు వారు చెప్పుచున్నారు.

ప్రజలకు సురక్షితమైన ప్రాంతములకు

(2 వ పేజీ చూడుడు)

ఏటో అధికారం

మి. రా. సమావేశంలో చర్చ

న్యూయార్క్, అక్టోబరు 26: నేడు మిత్రరాజ్యసమితి సాధారణసంఘ సమావేశంలో నార్వే, టర్కీ, ఇరాన్ రాజ్యాల ప్రతినిధులు రష్యా వీటో అధికారాన్ని వినియోగిస్తున్న పద్ధతి సమంజసంగాలేదని విమర్శించారు.

ఈ విమర్శలన్నింటికి సమాధానం చెప్పడానికి రష్యా ప్రతినిధులు సమావేశంలో ఎప్పుడు ఉపన్యసించ దలపెట్టిందీ ఇంకా తెలియలేదు.

స్పెయిన్ ఫ్రాంకో ప్రభుత్వం విషయమై సమావేశంలో ప్రత్యేకచర్చ జరిపి రావలసిందని ఈ విషయంలో రష్యాగాఢమైన ఆసక్తి చూపుచున్నదనీ, నార్వేప్రతినిధి హాంగ్‌స్టర్‌లాంజ్ విజ్ఞప్తి చేశాడు. ఇది నేటి చర్చలో చాలా గమనార్హమైన అంశము.

స్పెయిన్‌ప్రజలకు ఇంకా ఫ్రాంకో ప్రభుత్వంపీడన తప్పనందుకు నార్వేప్రజలు చాలా సంతాపం చెందుతున్నారని లాంజ్ అన్నాడు. మిత్రరాజ్యసమితి సాధారణ పథకాన్ని సవరించడానికి ఇరాన్ సుముఖంగాలేదనీ, కాని అగ్రరాజ్యాలు వీటో అధికారాన్ని చీటికిమాటికి నిర్లక్ష్యంగా ప్రయోగించకూడదనీ ఇరాన్‌ప్రతినిధి ఫెరిక్స్ నియెమోడెల్ రిక్రో అన్నాడు.

అమెరికా సాధారణ చర్చలో పాల్గొనకపోవడానికి నిశ్చయించుకున్నది. సాధారణచర్చ కనీసం బుధవారం వరకైనా జరుగుతుంది; గురువారంనాటికి కూడా పొడిగించబడవచ్చును. ఫ్రెంచి, చైనా, ఈజిప్టు, జెకోస్లోవాకియా, సౌదీఅరేబియా, పోలెండు, సిరియా, వైట్‌రష్యా ప్రతినిధులు సోమవారంనాడు ఉపన్యసిస్తారు.

మంగళవారంనాడు ఉపన్యసిస్తామని చేర్లిచ్చిన ఆరుగురు ప్రతినిధులలోనూ, నెదర్లాండ్ ప్రతినిధిమాత్రం ఒప్పుకున్నాడు. బుధవారంనాడు ఇద్దరు ఉపన్యసిస్తారు; ఈ ఇద్దరిలోనూ లెబనాన్ ప్రతినిధి ఒకడు.

భద్రతామండలిలో భారతదేశానికి సీటు ఇప్పించడంకోసం బ్రిటిష్ ప్రాతినిధ్యంకూడా తోడ్పడుతుందని, నేటిరాత్రి అధికారరీత్యా తెలియవచ్చింది. వీటో అధికారాన్ని తొలగించడం వెంటనే సాధ్యంకాకపోయినప్పటికి, కనీసం దీని ప్రయోగాన్ని పరిమితంచేయడానికి అయినా సాధనోపాయాలు ఆలోచించవలెననీ, టర్కీ ప్రతినిధి హుస్నేన్ బాద్యూ అన్నాడు.

అనంతరం అధ్యక్షుడు పాల్ హెన్రీ స్పాక్ సమావేశాన్ని సోమవారంనాడు సాయంత్రం నాలుగుగంటలవరకు వాయిదా వేశాడు.

బందరు కాలేజీ విద్యార్థుల సమ్మె

పరిష్కారకమిటీ నియామకం

బందరు, అక్టోబరు 27: తూర్పుకృష్ణా కాంగ్రెసుకమిటీవారు బందరు హిందూ కాలేజీ విద్యార్థులసమ్మె సమయమై విచారణజరిపి, తగాదా పరిష్కారం చేయడానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు. తూర్పుకృష్ణాజిల్లా, బందరుపట్టణ కాంగ్రెస్ అధ్యక్షు కార్యదర్శులు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడూ ఈ ఉపసంఘంలో సభ్యులు. ఈ ఉపసంఘం ఇవాళ సమావేశమౌతున్నది. విద్యార్థిసంఘంవారు పరిస్థితులను వివరిస్తూ ఒక నివేదికను తయారుచేశారు.

ఈ సమయంలో సమ్మెప్రోత్సాహకులపై ఏమిచర్యతీసుకోబోతున్నదీ తెలియచేయవలసిందని ప్రభుత్వంనుండి ప్రిన్సిపాల్‌కు ఉత్తరువు వచ్చినట్లు తెలిసి విద్యార్థులు కొంత ఆందోళన చెందుతూవున్నారు.

ప్రిన్సిపాల్ త్వరలోనే ఒకసమగ్రనివేదికను తయారుచేసి రాష్ట్రవిద్యామంత్రికి పంపనున్నట్లు తెలుస్తున్నది.

విద్యాశాఖ మంత్రివద్దకు రాయబారము

మద్రాసు, అక్టోబర్ 27: బందరు హిందూకాలేజీ సమ్మె సంబంధంలో యిక్కడికివచ్చిన విద్యార్థి ప్రతినిధివర్గం, మొన్న ప్రధాన ప్రకాశంగారినీ, విద్యాశాఖమంత్రి అనినాథలింగం చెట్టిగారినీ, కూర్మయ్యగారినీ, తెన్నేటి విశ్వనాథంగారినీ కలుసుకుని బందరు కాలేజీ సమ్మె పరిస్థితుల్ని వివరంగా తెలియజేశారు. మళ్లీ కలుసుకోమని విద్యాశాఖామాత్యుడు చెప్పడంవల్ల నిన్న మధ్యాహ్నం ప్రతినిధివర్గం వారు విద్యామంత్రినీ మళ్లా కలుసుకొని, ఒక నివేదిక సమర్పించారు. వారు సానుభూతితో ప్రతినిధివర్గం తెలిపిన విషయాల్ని విని అవసరమైన చర్యని తీసుకుంటామని చెప్పారు.

పట్టాభిగారి అభిప్రాయం

బాపట్ల, అక్టోబర్ 23: డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని, డిటెన్షన్ విధానంపై వారి అభిప్రాయము అడుగగా పరీక్ష విధానం వున్నంతకాలము డిటెన్షన్ విధానం అవసరమనీ, ప్రస్తుత పరీక్ష విధానం అంగీకరించు విద్యార్థులకు డిటెన్షన్ విధానం అవసరమనీ అసలు యీ పరీక్ష విధానంలోనే మార్పు రావాలనీ అన్నారు.

కాళేశ్వర్రావుగారిఅభిప్రాయం

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులవారిని వారి అభిప్రాయము అడుగగా యీ డిటెన్షన్ రాత్రుని వెంటనే రూపు, మాసిపోయినగాని విద్యార్థులకు సౌఖ్యము లేదన్నారు. (స్వ. వి.)

'ప్రజాక్షేమంనిమిత్తంఅందరి సహకారం అవసరం'

సమష్టిబాధ్యత ప్రసక్తే లేదని

లియాకత్ ఆలీ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 26: "మాది బాధ్యతతో కూడుకున్న సంస్థ; మా కర్తవ్యమేమిటో మాకు తెలుసు. ఇతరులకు హామీ ఇవ్వవలెననే సమస్యేలేదు. ప్రస్తుత రాజ్యాంగాన్ని అనుసరించే నేటి ఈ కేంద్రప్రభుత్వం ఏర్పడింది. అందువల్ల సంయుక్త బాధ్యతకుగాని, సమష్టిబాధ్యతకుగాని అగత్యమేమీలేదు. ఐతే, కేంద్రప్రభుత్వంలో చేరిన 'ప్రతి సభ్యుడూ' సాధారణపౌరుడి క్షేమంకోసం సామరస్యంతో సహకారంతో పనిచేయవలెననే వాంఛను, సంకల్పాన్ని కలిగివుండడం అవసరం. ప్రస్తుత రాజ్యాంగంకింద ఏ ఒక వ్యక్తో ప్రభుత్వనాయకుడుగా వుండవలసిన అగత్యంకూడా లేదు. కాంగ్రెస్ ప్రతినిధులు ఒక నాయకుణ్ణి ఏర్పాటుచేసుకున్నారు; ముస్లింలీగ్‌వారు తమ నాయకుణ్ణి తాము ఎన్నుకుంటారు." అని లియాకత్ ఆలీఖాన్‌గారు పత్రికాప్రతినిధుల సమావేశంలో తాము ఏ పద్ధతిమీద ప్రభుత్వంలో చేరితిరో వివరిస్తూ ఈరోజు ఒక ప్రకటన చేశారు.

అధికార స్వీకారానంతరం లియాకత్ ఆలీఖాన్‌గారు పత్రికా విలేఖరుల సభ జరపడం ఇదే మొదటిసారి. "ముస్లిం ఇండియా క్షేమాన్నీ, ఈ విశాల ఉపఖండ ప్రజాబాహుళ్యపు క్షేమాన్నీ కాంక్షించినదయే ముస్లింలీగు కేంద్రప్రభుత్వంలో చేరడానికి నిర్ణయించింది. ఈ ప్రభుత్వంలో కాంగ్రెసు, ముస్లింలీగుల ప్రతినిధులు, ముస్లురుమైనార్టీ వర్గాలప్రతినిధులువున్నారు. కాంగ్రెసువారు తమనాయకుణ్ణితాము ఎన్నుకున్నారు, ముస్లింలీగు ప్రతినిధులకు కూడా ఒక నాయకుడు వుంటాడు. మా బాధ్యత ఎంత గొప్పదో మాకు తెలుసు. మేము ఏదో అసామాన్యంగా కేంద్రప్రభుత్వంలో చేరడానికి నిర్ణయించుకోలేదని హామీ ఇస్తున్నాను.... భారతదేశమంతా ఒకేజాతికాదు. అనేకజాతులవారు ఇక్కడవున్నారు. ఈ విశాల ఉపఖండంలో నివసిస్తున్న వివిధజాతులవారికీ ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వుంటేనే తప్ప భారత ప్రజాబాహుళ్యంలో శాంతిగాని, సౌహార్దంగాని ఏర్పడదు. భారతదేశంలో ఏకపక్షప్రభుత్వాన్ని స్థాపించడం సంభవంగాని, వాంఛనీయంగాని కాదేమోనని నాకు తోస్తున్నది. ఇది మనం అనేకక్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్న సమయం. దేశంలోని వివిధజాతులవారికి ప్రాతినిధ్యం వుంటేనే తప్ప ఏప్రభుత్వమూ ఇప్పటున్న ఈ సమస్యలను జయప్రదంగా ఎదుర్కోలేదు."

ఏవేవో హామీలను, వాగ్దానాలను ఇచ్చినమేదట గాని ముస్లింలీగు కేంద్రప్రభుత్వంలో చేరలేదని పత్రికలు ప్రకటించినవార్తలను గురించి లియాకత్ ఆలీఖాన్‌గారు ఇలా వివరించారు:

"మాది బాధ్యతతో కూడుకున్న సంస్థ, ఇతరుల కెవరికీ హామీ ఇవ్వవలెనన్న అగత్య మేదీలేదు. మనదేశ ప్రజలక్షేమాన్ని అభిలషించినవారమై కేంద్రప్రభుత్వంలో చేరడానికి నిర్ణయించుకున్నాము. మా బాధ్యతేమిటో మాకు తెలుసు. దాన్ని ఎలా నిర్వహించవలెనో కూడా తెలిసినదే. వైస్రాయి కార్యవర్గంలోని మిగతా సహచరులతో సౌమనస్యంతో పనిచేయవలెనన్నదే, మా సంకల్పమని స్పష్టపరుస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని యుద్ధరంగంగా మార్చవలెననే అభిలాష మాకేమీలేదు. దేశంలో ఓపినంత సంఘర్షణ జరుగుతూనే వున్నది. ఈ సంఘర్షణ సమాప్తం కావలెననే కోరుతున్నాము. దేశంలో శాంతి ఏర్పడవలెననన్నదే మాఅభిమతం. ప్రస్తుతం కనిపిస్తున్న ద్వేషభావం పోవలెననే ఆశిస్తున్నాము. భారతదేశమంతటా గత కొన్ని నెలలుగా జరుగుతున్న సంఘటనలను తలుచుకొని, ఏభారతీయుడూ గర్వపడడమనే నా అభిప్రాయం.

కేంద్ర ప్రభుత్వంలో మేము చేరడంవల్ల దేశంలో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందనే ఆశిస్తున్నాము. ఇప్పుడు దేశంలో అనేక సమస్యలు ఉత్పన్నమైనవి. మహాసంగ్రామానంతరం యెప్పుడూ ఇట్టి సమస్యలు ఏర్పడుతూనే వుంటవి. వీటిని పరిష్కరించుకోవలసి వున్నది. కాబట్టి, ఇది పరకటకం కాదు యెక్కువగా ఇప్పట్టున దేశంలో శాంతియుత వాతావరణం ఏర్పడడం యెంతైనా అవసరం.

ప్రజాబాహుళ్యపరిస్థితిని చక్కబరచడమనే సమస్యను ఇప్పటివరకూ అన్యాయంగా నిర్లక్ష్యం చేస్తూవచ్చారు. ముస్లింలీగు ప్రతినిధులైన నా సహచరులు, నేనూ కలసి ప్రజాబాహుళ్యపరిస్థితిని చక్కబరచడానికి స్థిరసంకల్పంతో కృషిచేస్తాము. ఇదే మా ప్రథమకర్తవ్యంగా పెట్టుకుంటాము. మేము తీసుకునే ప్రతిచర్యకూ, అనుసరించే ప్రతివిధానానికీ, ఈ దృక్పథమే

(2 వ పేజీ చూడుడు)

చేనేత వస్త్రం-మిల్లువస్త్రం

మద్రాస్ ప్రభుత్వపు స్కీము

గాంధిమహాత్ముని హరిజనవ్యాసం

అహమ్మదాబాదు, అక్టోబరు 27: నేడు హరిజనపత్రికలో "చేనేతవస్త్రం-మిల్లువస్త్రం" అనే శీర్షికతో గాంధిమహాత్ముడీ క్రిందిరీతిగా వ్రాసెను.

మద్రాసురాష్ట్ర ప్రధానమంత్రి ఆ రాష్ట్రములోని పెద్ద ధనికులైన వ్యాపారస్థులతోనూ, ఆచటి వాణిజ్యమండలితోను కొందరు కాంగ్రెసు ప్రముఖులతోను కూడా తగాదాలు పెట్టుకొన్నాడు. మద్రాసు పత్రికలలో యీ వివాద విషయమై ప్రకటింపబడిన వ్యాసములు కొన్ని కత్తిరింపబడి నాకు పంపబడెను. ఈ వ్యాసములలోని వ్యాఖ్యాన విమర్శలన్నియు స్వార్థపరత్వముతోను అజ్ఞానంతోను చేయబడినవై యున్నవి. ఈ వివాదములో నా పేరుకూడా ప్రస్తావింపబడినది. మద్రాసు ప్రధాని అములుపరచెడి స్కీమును తయారుచేసినది నేనే అనే కారణంచేత యీ తేటతెల్లమైన వ్యవహార విషయములో నిష్పాక్షికంగా విషయవిమర్శ చేయుటకు సంకోచింపనక్కరలేదు.

ఆలోచించవలసిన ముఖ్యసమస్య ఏమిటంటే:—మద్రాసు రాష్ట్రములో కొత్త బట్టల మిల్లులను ఏర్పాటు చేయుటకు నూనా, యిప్పుడున్న బట్టమిల్లులలోని వస్త్రోత్పత్తి రెండింతలగుటకు వీలుగా ఆ మిల్లులను అభివృద్ధిచేయుటకును మద్రాస్ గవర్నమెంటువారు ప్రోత్సహించే యెడల, మద్రాసు రాష్ట్రములో ఖద్దరు పరిశ్రమ సర్వత్ర విస్తరించగలదా? గడ్డను నేయుటకు వినియోగింపబడు ప్రతి ఖరీదుకంటెను తక్కువ ఖరీదులకు కూడా, పూర్వము జపానువారు ఇండియాను సప్లయిచేసిన రీతిగా, మనమిల్లు లిప్పుడు గుడ్డను విశేషంగా తయారుచేసి సప్లయి చేసేయెడలను, మిల్లువస్త్రములకు విశేషంగా ప్రభుత్వము సహాయం చేసేయెడలను ఖద్దరుదయ్యమ మనేది ఒక ఆటగా మాత్రమే తయారౌతుందని గ్రామస్థులు గ్రహింపలేరా? వాండ్లంతా వట్టి అమాయకులా?

గ్రామస్థులు తమ సొంత అవసరములకు తగినంత గుడ్డనైనను తయారుచేసికొనుటకు కావలసిన నూలును పడుకుటకు తమకుగల తీరిక కాలమును వినియోగించుకోలేనియే, మద్రాసు గవర్నమెంటు యీ స్కీమును నిస్సంశయంగా ఉద్దేశించినది. తమకు పనిపాటు లేనికాలమును దేశానికి తమకు అక్కరకు వచ్చేరీతిగా వినియోగించుమని ప్రజలను ప్రోత్సహించుట కేవలము వెర్రి ధ్రువతో కూడిన ఉద్యమమా? చేతినిండా పనిపాటులు కావలెనని కోరేవారికి ఇంతకన్న ఎక్కువ లాభకరమైన యితర వ్యాపారవ్యాపంగమును చూపించుటకు తగిన సుసాధ్యమైన స్కీము మరొకటి ఉన్న సందర్భంలో మద్రాసు గవర్నమెంటువారి ప్రస్తుతపు స్కీమును ఆక్షేపించుటకు తగిన అవకాశ మేర్పడగలదు. దేశానికి ప్రజలకు త్రికరణశుద్ధిగా సేవ చేయుటకు పూనుకొనినటువంటి దేశసేవకులకు మంత్రులకు కేవలము మూఢవిశ్వాసులనియు, స్వమతావేశ తత్పరులనియు, ప్రత్యక్ష ప్రపంచజ్ఞానశూన్యులైన ఊహాలోకవిహారులనియు, పరిహసించి ఆక్షేపిస్తూ ఉండడం ఎవరికిన్ని గౌరవప్రదమైన సత్కారక్షేపంకాదు.

గ్రామస్థులు గౌరవంగా కష్టించి కృషిలోకి రావలెనని ప్రయత్నించేయెడల, పెద్దపెద్ద ధనికులును, యితర యంత్రాగార వ్యాపారస్థులుమీద ధ్వజమెత్తుట సంచితకాదు.

మద్రాసు రాష్ట్రంలోని కొత్తమిల్లుల విషయములో మద్రాసుప్రభుత్వపు స్కీము లోపభూయిష్ఠముగా నున్నదని నేనుకని పెట్టితిని. ఒకవైపున మిల్లుల అభివృద్ధి యున్నూ, మరొకవైపున ఖద్దరు వ్యాప్తి యున్నూ సమ ఉజ్జీగా సాగుచుండవలెననుట చాలా అసందర్భంగాను, అవ్యక్తంగాను ఉన్నదని టెక్స్టైలుకమిషను గ్రహించాడు. అఖిలభారత చర్కాసంఘము

(3 వ పేజీ చూడుడు)

కలకత్తాలో తిరిగి అల్లరులు

పోలీసుఅధికారులపై దుండగీండ్ర తుపాకీకాల్పులు

కలకత్తా, అక్టోబరు 26: అక్టోబరు 25 వ తేదీ అర్ధరాత్రము అయ్యేసరికి కలకత్తా నగరము అంతా తిరిగి సంక్షోభము కార్చిచ్చుమాదిరిగా చెలరేగింది. కలకత్తా ఉత్తర భాగాన ఉన్న శివాకగ్రామాలు కాశీపూరు, ఉల్టాడాంగలలో బారకాసులు తగలపెట్టినారు. అనేకమంది ఆపదపాలు అయి ఉంటారని తోస్తూఉంది. పహారా ఉన్న పోలీసువారినీ కత్తిచేస్తున్న పోలీసువారినీ అనేక పర్యాయములు దుండగులు కొట్టడమున్నూ సంభవించింది. గూర్ఖా పహారావాడిదగ్గిర సుపాకిని లాక్కొనిపోయినారు.

26 వ తేదీ ఉదయము బస్సులూ టాక్సీకార్లూ యథాప్రకారము బయలు దేరలేదు. ట్రాములున్నూ ఆగిపోయినవి. కలకత్తా దక్షిణ భాగములో మధ్యాహ్నము వరకూ కొద్దిగా ట్రాములు నడిచినవి. అయితే అల్లరిమూకలు మధ్యాహ్నం ఆట్రాములను అటకాయించి నడవకుండా చేసివేసినారు. పోలీసులున్నూ మిలటరియున్నూ టాంకులతో వీధులను ఆక్రమిస్తున్నారు.

అనేకప్రాంతాలలో కొట్లాటలు విరివిగా సాగుతూ ఉన్నవి. చంపిన శవాలను రస్తాల ఆడుగున ఉండే మురుగుకాలవలలోకి తోసివేస్తున్నారు. బాకు పోట్లు పోట్లాటలు అట్లా ఉండగా ఈ రోజున జారశంకో, మనిక్తల, మీర్జాపూరు, శ్యామ్‌బజారు, బల్గేచియా పయిక్పరా, కలకత్తా మధ్యభాగము, దక్షిణభాగము మొదలయిన ప్రాంతాలలో విపరీతమయిన సంక్షోభము చెలరేగింది. ఒకడిముక్కు చెక్కివేసినారు. మరొకడి చెయ్యి విరగకొట్టినారు.

(2 వ పేజీ చూడుడు)

నోటీసు

కనిగిరి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
O. S. No. 206 of 40.
E. P. No. 271 of 46.

వాది:—గోనుగుంట సీతారామయ్య.
ప్రతివాది:—రాజా కామినాయుని బంగారు కుమార శ్రీరాములనాయునింగారు

ప్రతివాదికి తెలుపునది యేమనగా.

విరాకు నుండి ఎస్టేటువల్ల రావలసి Court of wards లో చేరి నిల్వయుండు అలవన్సుల మొత్తం రు 900/- లలో నుంచి యీ నెంబరు డిక్రీబాకీకి జప్తుకోరి వారంటు దరఖాస్తువాది దాఖలుచేసియున్నాడు. మీ కేమయినా ఆక్షేపణలున్నచో 17-11-46 తేది పగలు 10 ఘంటలకు కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలెను. లేనిచో యప్పు పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనవలెను.

కనిగిరి, 12-10-46. } కె. సుబ్బరాయుడు, వాదితరపు ప్లీడరు.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుమీచిరోడ్, మదరాసు.
బ్రాంచీ ఆఫీసులు:

యస్ప్లనేడ్. ట్రిప్లికేన్. మైలాపూరు. యెగ్మూరు. త్యాగరాయనగర్. మౌంటురోడ్డు. పరవువాకం. బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు పబ్‌ఆఫీసుల కంపు జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	69,96,600
వెచ్చించినమూలధనము	..	50,79,613
రిజర్వుఫండు	..	56,87,200
డిపాజిట్లు		17 కోట్లుపైగా

అన్నిరకమైన బ్యాంకింగు వ్యాపారము చేయబడును

నివరమునకు బ్యాంకు యే ఆఫీసునైన వ్రాసి తెలిసి కొనవచ్చును.

ఎస్. గోపాల అయ్యర్.
కార్యదర్శి

NB 161.

కూరగాయలు పండించండి

అక్టోబరు, నవంబరుమాసములలో వేయడానికి ఇంగ్లీష్-ఇండియన్ కూరగాయవిత్తనములు-పూలవిత్తనములు - కలరు ప్యాకెట్టుతో 20 ప్యాకెట్లు రు4. నాగన్న బ్రదర్స్, అలమూరు-బెంగుళూరు

కావలెను

అయిలు ఇంజనులు, జన్స్, కావలసియున్నవి. అమ్మజూపువారు ధర పగయిరా వివరములతో యీ క్రింది అడ్రస్సుకు వ్రాయవలెను.

ది సేషనలు యింజనీరింగు వర్క్సు,
చోడే అప్పారావు,
(1) కాకినాడ.

మదరాసునుండి

విమాన ప్రయాణము

చార్జీ

హైదరాబాదు
(2 గంటల 20 నిమిషములు) రూ 55/-

నాగపూర్
(4 గంటల 30 నిమిషములు) రూ 130/-

భోపాల్
(6 గంటల 20 నిమిషములు) రూ 160/-

గ్వాలియర్
(8 గంటల 5 నిమిషములు) రూ 190/-

ఢిల్లీ
(9 గంటల 40 నిమిషములు) రూ 230/-

ఇతర వివరములకు యీ క్రింది వారికి వ్రాయుడు:

డక్కన్ ఎయిర్వేస్

సెంట్ థామస్ మౌంట్ ఏరోడ్రోమ్.
ఫోన్ - 88955.
మీనంబాకము - మదరాసు.

ట్రావెల్సు లిమిటెడ్,

సెలవులు కూడ కలుపుకొని అన్ని రోజులలోను తెరచియుండును.
9, మౌంట్ రోడ్డు - మదరాసు.
ఫోన్ - 8575.

దిగువవాటికి నమ్మకముగా చికిత్సచేయబడును

(1) బహిష్టు జబ్బులు
(2) కుసుమవ్యాధి
(3) వంధ్యత్వము
(4) అన్ని వయస్సులలోను నరముల బలహీనత.
(5) ధాతుపుష్టి లోపము
(6) ఒరుబీజము
(7) మూలవ్యాధి.

డాక్టర్ నారూ, సెక్సోలజిస్టు, జి. టి. మదరాసు
24, బ్రాడ్వే,
హాస్పిటలు తెరచియుండుకాలము
మామూలు రోజులలో ఉ॥ 8 మొదలు 12 వరకు, సా॥ 4 మొదలు 7 వరకు.
శని, ఆదివారములలో ఉ॥ 8 మొదలు 12 వరకు మాత్రమే.

N. B. చికిత్స రహస్యముగా నుంచబడును. జవాబుకు తపాలాబిళ్లలు పంపుడు. వరిబీజము, మూలశంక వ్యాధులు, శస్త్రచికిత్స లేకుండా వారము రోజులలో కుదుర్చబడును.



రాష్ట్రీయ విద్యార్థుల విద్యావిషయిక మహాసభ

విద్యాశాఖ మంత్రి ప్రారంభించారు

మదరాసు, అక్టోబర్ 26: ఇండియన్ స్టూడెంట్సు కాంగ్రెసు యాజమాన్యమున రాష్ట్రీయ విద్యార్థుల విద్యావిషయిక మహాసభ క్రైస్తవ కళాశాల హైస్కూలులో శ్రీ పి. చెంచయ్యయం. ఏ. యం. యల్. గారి అధ్యక్షతనమహావేశమైంది.

విద్యాశాఖామంత్రి శ్రీ టి. యస్. అవినాశిలింగం శెట్టియార్ గారు మహాసభ ప్రారంభోత్సవం జరుపుతూ యిట్లా అన్నారు.

సెలెక్షన్లవల్ల డిటెన్షన్లవల్ల చాలా మంది విద్యార్థులు మానసికంగా చాలా సంకటపడుతున్నట్లు తెలుసుకున్నాను. ఈవిషయం సంకటానికి కారణమైనందుకు విచారపడుతున్నాను. ప్రభుత్వం దాన్ని ఆలోచిస్తుంది. ఈ సంస్థల అంతర్వ్యవహారములలో జోక్యం కలుగజేసుకొనేందుకు ప్రభుత్వానికి ఏ విధమైన అధికారం లేదు. లేకపోయినా చేతనైనదంతా చేస్తామనే చెబుతున్నాను. విద్యార్థులకు ఉపాధ్యాయులకు సౌహార్దత విశ్వాసం ప్రేమభావాధ్యం అధికం కావాలనీ అది యిప్పుడులేదనీ చెబుతున్నాను. స్కూళ్లలో సమ్మెలు చేయరాదు. ప్రభుత్వానికి యిట్టి సమ్మెలయెడల సానుభూతి ఉండదు. విద్యావిధానం పునర్నిర్మాణ విషయమై ఉపాధ్యాయులే గాక విద్యార్థులుకూడా ఆసక్తి చూపుచుండుట పథి సూచక మనవలెను. ప్రపంచంలో భారతజాతి గొప్పజాతి కావటానికి తగిన విద్యావిధానం మనం తలపెట్టాలి. అట్టి విధానమును నిర్ణయించుటకు అందరూ తమవైన సలహాలు తెలిపి సహాయ్యపడవలెను. మన విద్యావిధానము ధనవంతులకే కాకుండా సామాన్య జనుల అభ్యుదయానికి అనుగుణ్యమైనదిగా కూడా నుండడం అవసరము. అపుడే దానిని నిజమైనజాతీయ విద్య అనవచ్చును. విద్యా పునర్నిర్మాణ విషయమై సలహాయిచ్చుటకు జరుపుకున్న యీ మీసభ జయప్రదముగా ముగియునని ఆశిస్తున్నాను.

ఫానెల్ గారు విద్యా శిక్షణ బాధ్యతను సంస్థానమే వహించాలనీ అన్నిమతాల వారు ఒకరితోనొకరు కలసిమెలసి మనుగట్లు చేయగల విద్యయే మనకు కావాలనీ పలికారు.

శ్రీ చెంగల్వరాయన్ గారు ప్రసంగిస్తూ భారతీయుల ప్రతిభ, విజ్ఞానము ఆచారములకు తగినట్టి విద్యావిధానము ఏర్పాటు చేయడం అవసరమనీ, ఆధునిక పరిస్థితులకు అనుగుణ్యమైన పద్ధతిని మన జాతీయావశ్యకతలను ఆలోచించు విద్యావిధానం అమలు పరచాలనీ కోరారు.

డంకన్ గ్రీన్‌లెస్ గారు విద్యావిధానంలో మత విద్యకు చాలా ప్రాధాన్యం తప్పక ఉండితీరాలని పలికారు. అలా ఉండేదానివల్ల వైషమ్యాలకు కారణమగునని తలచడం పొరపాటని చెప్పారు.

శ్రీ ఆర్. శివరామకృష్ణయ్యర్ గారు వృత్తివిద్యలు ఏరీతిగా నుండవలెననే విషయం విమర్శించి చెప్పారు.

శ్రీ యం. యస్. సభేశన్ గారు వర్ధా విద్యా స్కీము ఆదర్శమైన స్కీము అనీ, దేశస్థితిగతులను అనుసరించి దానిని అమలుపరచవచ్చుననీ అన్నారు.

వర్ధా విద్యావిధానం ప్రాతిపదికగా పెట్టుకొనియే యెట్టి విద్యావిధానమునైనా ఏర్పాటుచేయాలని సభవారు తీర్మానం ఆమోదించినమీదట సభ మధ్యాహ్నానికి వాయిదా వేయబడినది.

మంత్రుల పర్యటనలు

మదరాసు అక్టోబరు 25: మంత్రి శ్రీ ఆర్. రాఘవమీనన్ గారు యీదినం మలబారుకువెళ్లి యీనెల 29 వ తేదీ మదరాసుకు తిరిగివస్తారు. శ్రీ భక్తవత్సలంగారు లేవు బయల్దేరి: శాఖకు వెళ్లి నవం 2 వ తేదీ తిరిగి వస్తారు చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీ శ్రీ టి. విశ్వనాథంగారు యీవారం విశాఖకు వెడలి అక్కడ పర్యటనంచేసి వస్తారు. ప్రచార మంత్రి శ్రీవి. సూర్యనారాయణగారు యీనెల 29 వ తేదీ చీరాలకు వెళ్లి 30 వ తేదీని తిరిగివస్తారు.

కనపడుటలేదు

గుంటూరుజిల్లా, వేటపాలెములో గంజాం కృష్ణయ్యగారి కుమారుడు గంజాం వెంకటరావు అను 30 యేండ్ల బ్రాహ్మణ యువకుడు గుడియాత్తములో తన సోదరుడు కుటుంబరావు వద్ద నివసించుచూ, 7-10-46 తేది సాయంత్రమునుండి కనపడడము లేదు. ఎర్రగా నుండును. ఎత్తు 5'-4" లు. మోగును మర్యాకాలిన మచ్చ వున్నది. ఎవరైనను అతని జాడను దినపత్రికకి తెలిపినయెడల తగిన బహుమతి యివ్వబడును.

వి. వి. నరసింహం,
నెం. 1, బర్రోడా స్ట్రీట్,
మాంబళం. త్యాగరాయనగర్ పోస్టు.

మద్రాసు కు ఆహారం సప్లయి

రాజన్‌బాబు కృషి

మదరాసు, అక్టోబరు 26: కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖా మంత్రి రాజేంద్రప్రసాద్ గారు పంజాబు రాష్ట్రానికి వెళ్లి నందువల్ల అక్కడ ధాన్యసేకరణ ఆరువారాలు ముందుగానే జరగడం, మిల్లులకు ధాన్యాలు వశపరచడం జరుగబోతున్నది. ఇందువల్ల లోటు రాష్ట్రాలకు — ముఖ్యముగా మదరాసుకు — డిసెంబరు మధ్య నుంచి జనవరి మధ్య వరకు తగిన ఆహారధాన్యాలు సప్లయి అవుతవి. రాజన్‌బాబు నవంబరు మొదటివారం మధ్యరాష్ట్రాలలో పర్యటనంచేసి పంటదార్లు లోటు రాష్ట్రాలకు తమధాన్యం విసుక్కు సప్లయిచేయాలని విన్నవిస్తారు.

ఆహారస్థితి విషయమై రాజేంద్రబాబుతో సంభాషణ

ప్రధాని శ్రీ ప్రకాశంగారు శ్రీ రాజేంద్రప్రసాద్ గారిని చెన్నరాష్ట్రి ఆహార స్థితిగూర్చి ఢిల్లీలో ఉన్నపుడు చర్చించారు. దిగుమతులు ఆపి పరిగ్గా వచ్చినపుడు తప్పకుండా మదరాసురాష్ట్రి అవసరాలను సానుభూతితో విచారించి తృప్తిపరుస్తామని శ్రీ ప్రసాద్ గారు అన్నారు. శ్రీ రాజేంద్రప్రసాదుగారు మదరాసు రాష్ట్రానికి వ్యవధిచూచుకొని వస్తామని తెలిపారు.

రాష్ట్రానికి ఆహార సప్లయిలు

మదరాసు, అక్టోబరు 25: నెల్లూరు గుంటూరు జిల్లాలలో పంటధాన్యం వచ్చేవరకు ప్రజలు తినటానికి పశ్చిమగోదావరిజిల్లా నుండి నవంబరు మాసానికి గుంటూరుకు 3000 టన్నులు నెల్లూరు 2000 టన్నులు బియ్యం సప్లయిచేయుటకు ఏర్పాటు చేశారు.

భారతప్రభుత్వంవారు యీ రాష్ట్రానికి విదేశాలనుండివచ్చే సప్లయిలలో నుండి నవంబరు మాసానికి 20000 టన్నుల బియ్యం పంపునట్లు తెలిపియున్నారు. దీనికితోడు ఆసాం నుంచి 5000 టన్నులు పంజాబునుండి 5000 టన్నులు సి. పి. నుండి 5000 టన్నులు వస్తాయి. 2700 టన్నుల బ్రౌన్ బియ్యం 9000 టన్నుల ఆసాంబియ్యం 6000 టన్నుల వరిధాన్యంకూడా వస్తాయి. ఇవికాక 18000 టన్నుల బియ్యం విశాఖకు మదరాసుకు సప్లయి అవుతుంది.

ధాన్యం ధరల నిర్ణయ సలహాసంఘం

మదరాసు, అక్టోబర్ 26: 1-11-46 వ తేదీనుండి ధాన్యం, బియ్యం, జొన్నలధరలను నిర్ణయించే విషయమై సలహా యివ్వటానికి 18 మంది అధికార సభ్యులు గల ఒక సలహాసంఘమును ప్రభుత్వంవారు నియమించియున్నారు. ఈ సంఘం యీ నెల 29 వ తేదీ ఉ॥ 11 గంటలకు సెక్రిటేరియటులో సమావేశమగును.

పై సంఘంలో మంత్రి ఆర్. రాఘవమీనన్, మంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా, సి. ఆర్. వెస్టుల్క్, శ్రీ బి. వినాత్, జి. వి. సుబ్బయ్య, శ్రీ పి. బుచ్చినాయుడు, శ్రీ యస్. రంగారెడ్డి, ఎం. యల్. సి, శ్రీ జి. వెంకటరెడ్డి యం. యల్. ఏ, శ్రీ సి. ఆర్. కన్నయ్యశెట్టి, శ్రీ ఇ. జే. ణి గోపాలరెడ్డి గారు యింకా కొందరు సభ్యులుగా నంటూన్. శ్రీ పి. పి. సుబ్బరావు గారు కార్యదర్శిగా నుందురు.

ఆహార సంఘాలగూర్చి యీ నెల 15 తేదీ తరువాత అందునట్టి ఫిర్యాదులను ప్రభుత్వంవారు లెక్కకు తీసుకోరని తెలుపబడుచున్నది.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

సెప్టెంబరులో జరిగిన పరీక్షల్లో ఈ క్రింది రిజిస్టరు నెంబర్లుగల విద్యార్థులు కృతార్థులైనారు:

బి. కాం. 1 వ భాగం-ఇంగ్లీషు
3 వ తరగతి: 1 2 3 4 5 6 7 9 10 11 14 15 16 17 77 78 80 81 85 86.

2 వ భాగం హిందీ

2 వ తరగతి: 7 12.
3 వ తరగతి: 1 2 3 4 6 8 13 18 19 21 24 25 26 29 32 35 36 77 87 88 89 90 91 92 93 94 95 96 99 100 101 102.

3 వ భాగం

రెండవ తరగతి: 42 మాత్రమే.
3 వ తరగతి: 1 2 7 10 11 14 16 17 22 29 32 39 41 43 45 48 49 51 52 54 55 60 62 63 64 69 70 74

బి. కాం. (ఆనర్స్) 1 వ భాగం ఇంగ్లీషు 61 62 63 64.
(హిందీ) తర్జుమా 65 66.

లీగ్ ప్రోత్సాహం

(1 పేజి తరువాయి)

తీసికొనిపోవుటకు పోలీసురక్షణ, సైనికుల రక్షణ అత్యవసరముగానున్నది.

మతాంతరులుగా చేసినవిధము

తమ ప్రాణములు దక్కించుకొనుటకు హిందువులు ఇస్లామ్ మతము స్వీకరించవలసినవారైరి. మతము మార్చుకొన్నందుకు చిహ్నాము వారికి ఆ ప్రాంత మహమ్మదీయులు పెట్టుకొను టోపీలాంగబడుచుండెను. చాలా టోపీలమీద పాకిస్థాను పటము, పాకిస్థాన్ జిందాబాదు మున్నగు మాటలు ముద్రింపబడియుండెను. హిందువులను శుక్రవారం ప్రార్థనలకు రప్పించి కౌల్మా పఠింపవలెనని, నమాజు చేయవలెనని బలవంతము చేయుచుండిరి. స్త్రీలకుంకుమబొట్టును, గాజులను పగులగొట్టిరి. మతము మార్చుకొన్నట్లు చిహ్నముగా పీరుచే పవిత్రము చేయబడిన బట్టను ముట్టుకొనవలెనని కోరుచుండిరి. స్త్రీలుగూడ కౌల్మా పఠింపవలసియుండెను. హిందు గృహములయందలి విగ్రహములన్నిటిని నాశముచేసిరి. అల్లరులు జరిగిన ప్రాంతములయందలి హిందూ దేవాలయములన్నిటిని దోచిరి. లేదా తగులబెట్టిరి."

కలకత్తాలో తిరిగి అల్లర్లు

(1 వ పేజి తరువాయి)

ఈనాటి దురంతాలలో పోలీసు అధికారులమీద కత్తులతోనూ తుపాకులతోనూ దుండగులు దండయాత్ర చేయడము గమనించవలసిన విషయము. బీడన్ వీధిలో ఒక కాన్‌స్టేబుల్‌కు బాకుపోట్లు తగిలినవి. చిత్పూరు, కాశీపూరు ప్రాంతాలలో ఇద్దరు కాన్‌స్టేబులకు తుపాకి కాల్పుల బాపతు గాయాలు అయినవి. కలకత్తా మధ్యభాగములో ముగ్గురు పోలీసు అధికారులకు గాయాలు అయినవి.

మీర్జాపూరు హారిసన్ రోడ్డు, బైటకు ఖానా, బర్రేచియా, శేఖవేన్ వీధి మొదలయిన ప్రాంతాలలో మధ్యాహ్నము వరకున్నూ పోలీసులు తుపాకులు కాల్చినారు. ఈ కాల్పులవల్ల ఎంతమందికి దెబ్బలు తగిలినవో తెలియలేదు.

ఈ రోజు హావురా సంక్షోభములో ఆరుగురు చనిపోయినారు. తెల్లవారు తూనే కాశీపూరులో ఉభయవర్గాల వారునూ కోట్లాటకు తయారు అయినారు. కొట్లాటను ఆపడానికి పోలీసువారు రెండు మార్లు తుపాకులు ప్రేల్చినారు. ఈ కాశీపూరు సంక్షోభములో తొమ్మిది మంది చనిపోయినారు. ఇరవై అయిదు మందికి గాయాలు అయినవి.

పయిక్పరాలో ఇద్దరిని దుండగులు చంపివేసినారు. నల్లురికి బాకు పోట్లతో గాయాలు అయినవి. ఈ ప్రాంతములోనే మరిరెండు మృతదేహాలను కాలవలో పడవేసినారు. మీర్జాపూర్, హారిసన్ రోడ్డులలో వచ్చిన సంక్షోభానికి పోలీసులు తుపాకులు ప్రేల్చివలసి వచ్చింది. కాల్పులవల్ల ఇద్దరికి గాయాలు అయినవి.

ఆర్మీయన్ ఘాట్‌లో పరుగుల ఎగుమతి దిగుమతి కూలీల మీద అల్లరిమూకలు వచ్చిపడి చాకులతో పొడిచినారు. కలకత్తా ఉత్తర భాగములోనూ మధ్యభాగములోనూ దుండగులు దుకాణాలకు నిప్పుముట్టించినారు. అందుకోసము పోలీసువారు తుపాకులు కాల్చినారు. ఒకడు చనిపోయినాడు. కలకత్తా మధ్యభాగములో ఒక ఇంటికి నిప్పుముట్టేసూ ఉన్నందువల్ల తుపాకులు కాల్పవలసివచ్చినది. ఈ కాల్పులవల్ల ముగ్గురికి గాయాలు అయినవి. బర్రేచియాలో పడవలవాండ్లు ముగ్గురు హతులు అయిపోయినారు. ఇంకొకరికి గాయాలు అయినవి. నిన్నటిదినము సంక్షోభానికి కాశీపూరు చిత్పూరు ప్రాంతాలలో 510 మంది యువకులను విద్యార్థులను అరెస్టు చేసినారు. ఈ రోజు సంక్షోభానికి 80 మందిని అరెస్టుచేసినారు. ట్రాము కారులలో ప్రయాణీకుల మీదుండగులు పడ్డందువల్ల ట్రాము కారుల రాకపోకలు ఆగిపోయినవి.

హావురాలో పోలీసువారు తుపాకులు ఉపయోగించ వలసివచ్చింది. అయితే కాల్పులవల్ల ఎవరికన్నీ ప్రమాదము సంభవించలేదు.

రాత్రి తొమ్మిదిన్నర గంటలకు ప్రభుత్వ ప్రకటనమువల్ల యీ రోజున కలకత్తా నగర సంక్షోభములో చచ్చిపోయినవారు 20 మంది అనిన్నీ, గాయాలు అయినవారు 73 మంది అనిన్నీ తెలుస్తూ ఉంది. హావురాలో ఈ రోజున చనిపోయినవారు ఆరుగురు. గాయాలు అయినవారు ఇరవైఒక్కమంది. దుండగుల పాలబడకుండా రెండు వందల మందిని పోలీసువారు కాపాడినారు

బస్సులు మొదలయిన వాహనాలవారు తమకు సరిఅయిన రక్షణము ప్రభుత్వమువారు ఇవ్వలేదని సమ్మె చేసినందువల్ల అనేకమంది ఆఫీసులకు హాజరు కాలేక పోయినారు.

పట్టణంలో ప్రజలు సోల్జర్లు ఇతర భారతీయ సోల్జర్లన్నూ పహరా ఇస్తున్నారు.

కలకత్తా పోలీసు కమీషనరు 144 మనుష్యులను తీసుకొని పోవడానికి ఉద్దేశించని మోటారు లారీలలో మనుష్యులను ఎక్కించుకొని పోగూడదని ఉత్తరువులు చేసినాడు. దుండగులు అనేకమందిని లారీలలో ఎక్కించుకొని ఆయా ప్రాంతాలకు తీసుకొనిపోయి సంక్షోభము కలుగచేస్తున్నారని తెలిసినందువల్ల ఈఉత్తరువులు చేసినారు.

కలకత్తాదక్షిణ భాగముఇంతవరకున్నూ ప్రశాంతముగా ఉంది. ఇప్పుడు అక్కడ కూడా సంక్షోభము బయలుదేరింది. కొంతమంది అక్కడ ఆపదపాలు అయినట్లు తెలుస్తూఉంది. కలకత్తా ఉత్తర భాగములోనూ మధ్యభాగములోనూ కడిదిన రాత్రి నుంచి సంక్షోభము తీవ్రముగా ఉంది అనేక ఇండ్లు తగులపెట్టడమున్నూ జరిగింది. ఆయా సంక్షుభిత ప్రదేశాలనుంచి ప్రజలను ప్రశాంత ప్రదేశాలకు చేరవేస్తున్నారు.

సురవర్దీ ప్రసంగము

"భయోత్పాతమువల్ల ఈ సంక్షోభము చెలరేగింది" అని బెంగాలు ప్రధానమంత్రి సురవర్దీ పద్దచెప్పి స్థితిగతులను గురించి ఇంకా ఈ విధముగా వివరించినాడు.

"వివిధ ప్రాంతాలలోనూ శాంతి వాతావరణము ఏర్పడేట్లు చేయడానికి ఆయా ముస్లిం స్వచ్ఛందసేవకులకు తగిన సలహాలు యిచ్చేటందుకు ముస్లిం రక్షకుల సమావేశము ఏర్పాటుచేయడము అయింది. దానితో హిందువులు భయభ్రాంతులు అయినారు. సమావేశానికి బెంగాలు ముసల్మానులుకానివారు ఇతర ప్రదేశాల నుంచి బహుకొద్దిమందేవచ్చినారు. కాని ఆ సమావేశానికి వేలకొద్దీ లక్షలకొద్దీ ముసల్మానులు ఇతరప్రాంతాలనుంచి వస్తూఉన్నారని హిందువులు వదంతులు పుట్టించినారు. ఆ సమావేశములో జరిగే కార్యక్రమానికి చిలవలు పలవలు అల్లికరపత్రాలు పంచిపెట్టినారు. ఆకరపత్రాల మీద అబీబుర్‌రహూన్ అనే ఆమన దస్కతు ఉంది. ఆకరపత్రాలను లక్షలకొద్దీ పంచిపెట్టినారు. అవి ముస్లిములీగు వారి తరఫున పంచినట్టు ఎవరో ఏర్పాటు చేసినారు. ఆకరపత్రాలలో ఉన్న కార్యక్రమము మహాభయంకరముగా ఉంది. ఇదంతా ఎవరో గిట్టనివారు హిందూ ముసల్మానులకు తగాయిదా పెట్టడానికి చేసిన పని. హిందువులు ముసల్మానులమీద చెలరేగవలెనని ముసల్మానులను మోసపుచ్చవలెనని ఈ విధముగా చేసినారని స్పష్టముగా కనబడుతూ ఉంది.

ఈ విధముగా ప్రజలను రెచ్చగొట్టి సంక్షోభము కలగచేసినందువల్ల ఏమి ప్రయోజనమో నాకు బోధపడుటలేదు.

ఇటువంటి పనులు చేయరద్దని ప్రజలకు నేను విజ్ఞాపనము చేస్తున్నాను.

ఆర్థంత్రికి లెక్కపెట్టేమాదగా తగలపడుతున్న ఇండ్లను ఆర్పడానికి కలకత్తా ఫైరుకు బ్రిగేడువారు నలభైచోట్లకు పరిగెట్టినట్లు తెలుస్తూ ఉంది.

మద్రాస్ ప్రభుత్వ ఖద్దరు విధానం

(1 వ పేజి తరువాయి)

చిన ఖద్దరు వ్యాప్తి స్కీముపూర్వసూచిసుసాధ్యమైనదేయనికూడా అంగీకరించెను. అతడే యీ స్కీముకు అనులుపరిస్తే మంచిదని మద్రాసుగవర్నమెంటుకు సిఫార్సుచేసెను. ఈ స్కీము ఆచరణయోగ్యమైనది కాని యెడల మెక్సుపైలు కమీషనరుకుగల పరువుప్రతిష్ఠకుగూడా భంగము రాగలదు. ఆయన పరువుపోతుందిగాక, ఆయన తెలివితేటలను ఆక్షేపించే వారి పరువుపోదు,

ప్రజాప్రతినిధి ప్రభుత్వము ప్రజాసామాన్యముకొరకై యీ స్కీమును అనులుపరచినది. ఈ స్కీముకు అనులుపరచిన ప్రాంతాలలో నైనను ఇది ప్రజారంజకమై వ్యాప్తిలోనికి రావలెను. ఇది ఒక్కవ్యక్తికి సంకల్పించిన స్కీముగా నుండుటకు వీలులేదు. ప్రభుత్వపక్షమంతియును, కాంగ్రెసు సభ్యులును హర్షించినస్కీముగా నుండవలెను. ఏ సందర్భములో నైనప్పటికీ యీ స్కీముకొరకై ఎవ్వరినీ నిర్బంధించకూడదు.

ఈ స్కీము స్వతస్సిద్ధముగా ఆచరణయోగ్యమైనదై యుండవలెను. ప్రజాసామాన్యమునకు లాభకరమైనదై యుండవలెను. ఈ స్కీము ఫలప్రదమగుట కుండవలసిన నియమములన్నియు లిఖితం రూపంలో ఉన్నది. వాటిని మద్రాసు గవర్నమెంటు తమలోతాము చర్చించిన పిమ్మటనూ, తత్సంబంధ వ్యాపారప్రముఖులతో చర్చించిన పిమ్మటనూ పూర్తిగా మద్రాసు గవర్నమెంటు ఆమోదించినదని నాకు తెలియుచున్నది.

ప్రస్తుతం ఇప్పుడు మద్రాసు రాష్ట్రంలో ఉన్న బట్టలమిల్లులకు మాత్రమే ఏవిధమైన భంగమూ కలుగదని మాత్రం గ్రహించవలెను.

ఈ ఖద్దరుద్యమము జాజ్వల్యమానముగా దేశమంతటను విస్తరించినయెడల, బట్టలమిల్లులకు దెబ్బ తగులుననే మాట చెప్పకయే చెప్పుచున్నది. అటువంటి సుదినము రావలెననియే నేను కోరుచున్నాను. అటువంటి సుదినము వచ్చినప్పుడు ధనికవర్గమువారు తమ అధికారం చలాయించకుందురు గాక!

ఇప్పుడు ముఖ్యంగా ఆలోచించవలసిన అంశమేమంటే, యీ ఉద్యమము సుసాధ్యంచుటలో మద్రాసు గవర్నమెంటుకు సంకల్పసిద్ధియున్నూ తగిన సామర్థ్యమున్నూ కలవా అనే విషయమును ఆలోచించవలసియున్నది. వారికి అవి లేవు అనే యెడల, ఉద్యమమంతా చెడిపోతుంది. వారికి అవి వున్నయెడల, యీ స్కీమును అందరూ ఆశీర్వదించవలసిందే. అది తప్పక జయప్రదము కావలసినదే.

లియాకత్ ఆలీ వివరణ

(1 వ పేజి తరువాయి)

ప్రాతిపదికగా వుంటుంది. సాధారణ పౌరుడి స్థితిగతులను పెంపొందజేయడమే మా ఆశయంగా వుంటుంది.

నా ఆర్థికశాఖను నిర్వహించడంలో ఏ విధానాన్ని అనుసరించేదీకూడా చెబుతాను. భాగ్యవంతులను మరీ భాగ్యవంతులుగానూ బీదవారిని మరీ బీదవారిగానూ చేసేపద్ధతి అవలంబించను. భాగ్యవంతులను కిందికి దించడం, బీదవారిని పైకి లేవనెత్తడం — ఇదే నా పద్ధతి.

రెండు ప్రముఖజాతులవారికీ — హిందువులకు, ముస్లిములకు—సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించడంపైనే, మైనార్టీవర్గాలకు పరిపూర్ణ భద్రతను, న్యాయాన్నీ సమకూరుస్తామని హామీ ఇవ్వడంపైనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడివున్నది.

భారతదేశ భవిష్యద్రాజ్యాంగం ఏస్వరూపంలో తయారైనప్పటికీ. దాన్ని తయారుచేయడంలో పైన చెప్పిన విషయాన్ని ప్రాథమిక సూత్రంగా పెట్టుకొనకపోయినట్లయితే, మనకష్టాలు, సమస్యలు తొలగబోవనీ అభిప్రాయపడుతున్నాను. తమ తమ ఆశయాలకు, విజ్ఞానానికి, సిద్ధాంతాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడానికి మనదేశంలోని ప్రతి జాతికీ స్వాతంత్ర్యం వున్నప్పుడే, మనకష్టాలు తొలగిపోతవి. తమ క్షేమానికీ, భద్రతకు ఏ విధమైన భయమూ జాతిర్లదనే నమ్మకం ప్రతి మైనార్టీవర్గానికీ కుదిరినప్పుడే, భారతదేశ భవిష్యత్ పరిపాలనా విధానంలో సంఖ్యాబలంపై ఆధారపడక, న్యాయాన్ని, ధర్మాన్ని ప్రధానంగా పెట్టుకున్నప్పుడే మనకు శాంతి లభ్యమవుతుంది.

ప్రస్తుత రాజ్యాంగానుసరణంగానే ఈ కేంద్రప్రభుత్వం ఏర్పడింది. అందువల్ల సమష్టి బాధ్యత, సంయుక్త బాధ్యత అనే సమస్యేలేదు, ఐతే, ప్రజల క్షేమంకోసం ప్రతిసభ్యుడూ సామరస్యంతోనూ, సహకారంతోనూ పనిచేయవలెననే సంకల్పాన్ని వాంఛను పెట్టుకోవాలి. పార్టీకి కలిగే ప్రయోజన, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయకూడదు. సాధారణ ప్రజలందరి క్షేమంకోసమూ పనిచేయాలి. సభ్యులందరూ తమతమశాఖలలో బాధ్యతవహించి సౌమనస్య సహకారభావంతో పనిచేసినట్లయితే, ఈ ప్రభుత్వం ఎన్నదగిన విజయాన్నే సాధించగలదు. ఇప్పుడు భారతదేశంలో మనం దేస్తున్నది ఒకరకమైన పరికొత్తప్రయత్నం. మన కేంద్రప్రభుత్వం లాంటిది ప్రపంచంలో మరెక్కడాలేదు. ఈప్రయత్నం జయప్రదమవుతుందనే ఆశిస్తున్నాను.

ఈ ప్రభుత్వం సక్రమమైన వాతావరణంలో పనిచేయడం సాధ్యపడే విషయమేనా అని చాలామంది మిత్రులు నన్ను ప్రశ్నిస్తున్నారు. సౌమనస్యంతో పనిచేయవలెననే ఉద్దేశంతోనే మేము ఈ ప్రభుత్వంలో చేరాము. ఒక్కచేత్తో చప్పట్లుకొట్టడానికి వీల్లేదనే సంగతి మీకు తెలిసిందే. ఈ ప్రభుత్వం జయప్రదంగా నిలవడమో, నిలవకపోవడమో ఇందులో పనిచేసే సభ్యులందరిపైనా ఆధారపడినసంగతి. దేశక్షేమం అన్నది మన కందరికీ ప్రియమైన విషయమే కాబట్టి, మనంచేస్తున్న ఈ ప్రయత్నం ఫలప్రదమవుతుందనే ఆశిద్దాము.

భారతదేశస్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకై మీగతా అందరూ ఎంత ఆత్రుత చెందుచున్నారో, ముస్లిములీగూ అంతేఆతృత చెందుతున్నది. దేశభక్తిని ఏ ఒక పక్షమో గుత్తకుతీసుకోవడం అసంభవమని పవాలం చేస్తున్నాను.

దేశానికి సంపూర్ణమైనస్వేచ్ఛ, స్వాతంత్ర్యము పొందితీరాలని మిగతావారందరిలాగే మేమూ పట్టుదలతో, ఆతృతతో వాంఛిస్తున్నాము.

కమ్యూనిస్టు ప్రచారానికి ప్రతికూల ప్రచారం

మదరాసు, అక్టోబరు 25: కమ్యూనిస్టు ప్రచారమును అణచటానికి ప్రతికూల ప్రచారము చేయుటకు స్కీమును ప్రచార శాఖామంత్రి తయారుచేసినట్లు ఆంధ్ర పత్రికలో వెలువడిన వార్త పరాయినదికాదనీ అట్టి వార్తకు ఆధారమేమీ లేదనీ ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

జె. డబ్ల్యు. డిమాన్
బ్రిటానిక్
విదేశవస్తు వేమీ లేనిది

బిడ్డల ఆరోగ్యమునకు

పసిపిల్లల వైద్యమున ప్రత్యేక నిపుణులు డాక్టర్ ఐ. యస్. యస్.— ఆర్. వి. యం. పి. గారు మూలికలతో తయారు జేయుటచే ఏ వ్యాధులైన నివారణ చేసి సర్వ ఇంద్రియములకు బలము గలిగించు చున్నది. మొదటి మోతాదునుండీ గుణము జేయును. ఒకసారి ఉపయోగించిన వారు యితర రకముల నక్కర లేదనుచున్నారు.

చూలింతలు, బాలింతలు గూడ నుపయోగింపవచ్చును. వివరము లన్ని సీసాతో గలవు. డాక్టరుగారి ఫోటో గుర్తు చూచి కొనుడు.

మందుల పాపులందేగాక అన్ని అంగళ్లలోనూ రు 1—8—0 కు మించకుండా అమ్మెదరు.

గుణము తెలుసుకొనుటకు
కాంపిలు సీసా రు 0—5—0.

వర్తకులకు ప్రత్యేక సౌకర్యము లున్నవి. వాని తెలుసుకోండి.

యేజంట్సు :
వి.యస్. నారాయణ సన్సు,
హెడ్ ఆఫీసు, కాకినాడ.
వి. రాజగోపాలన్,
బద్రిన్ వీధి, జి.టి. మద్రాసు.

ఈశ్వరు
రత్నపురుషతైలం
ఆంధ్ర దేశమందు ప్రశస్తికెక్కినది. అన్నిచోట్ల దొరకును.
ఈశ్వర ఫార్మసీ - రాజమండ్రి

తిన్న ఆహారము పులుపుగా మారినదా?

తిన్న ఆహారము పులుపుగా మారిన, కడుపులో వాయువుచేరిన, కడుపులో మంట, కడుపునొప్పి, వాంతియగునట్లున్న, మరితర జీర్ణశక్తియోర్కి ఆటంకములను నిర్మూలించుటలో అనేకమందిచే 'మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు' వాడబడుట చూడ ఎంత నమ్మకమైనదో తెలియగలదు.

తలనొప్పులు, మనస్సు కృంగుట, నిద్రపట్టకుండుట, గుండె దడదడ కొట్టుకొనుట, ఇవన్నియు కడుపులో తారుమారైన సంభవించును. వీటికి ఈ పౌడరును తప్పకుండ ఉపయోగించవలెను.

పై నుదహరించిన వాటిలో దేనితోనైనను బాధపడుచుండిన, మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును నేడే కొని, సేవించి, బాధ ఎంత త్వరగా నివారణమగునో మీ స్వానుభవము వలన తెలుసుకొనుడు.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును తప్పక మరేదీ కొనకుడు. దాని మీద "అలెక్స్. మెక్లీన్" అను చేవ్రాలుండును.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును ఉపయోగించుడు.

MACLEAN Brand Stomach Powder
Alex. C. Maclean

హృదయం : ఊపిరితిత్తులు

అపూర్వ చ్యవనప్రాశం

విటమిన్లు, అభ్రకం, ముత్యములు కలది. రక్త, ఆయువును, ఉత్సవము, పిల్లికూతలు, దీర్ఘకాలపుజబులు, క్షయ మొదలగు గుండె, ఊపిరితిత్తులవ్యాధులకు వజ్రాయుధము. శరీరమునకు బలము, జవసత్వము నొసంగును. 30 దినములకు డబ్బీ రూ 5/- పోస్టుఖర్చులు 12 అణాలు వేరు.

చరకాశ్రమం - ఆయుర్వేద ఫార్మసీ, 96, పట్నం బజారు. గుంటూరు.

బ్రాంచీలు:—బళ్లారి; జగ్గయ్యపేట; నరసాపురం.

కావలెను

భారతదేశములో ఆదర్శమైన జీవిత భీమా కంపెనీ అయిన

వెస్టరన్ ఇండియా లైఫ్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్‌కు

దక్షిణ సంస్థానములతో సహా మదరాసు రాష్ట్రములోని అన్ని జిల్లాలలోను ఆర్గనైజర్లు కావలెను. వివరములకు

వి. హెచ్. ఖాడిల్కర్, Esq., బి. ఏ. బి. కామ్.,
మేనేజరు,
మద్రాసు బాంచి, 16 మూరు స్ట్రీట్, జి. టి. మదరాసు.

కాలి పుండ్ల కొరకు

'టన్నఫ్యాక్స్' ఎల్లప్పుడు లాజయి యుండి, ట్యూబులోనుండి మీరు వాడుకొనునట్లు అది సిద్ధముగా చేయబడినది. అది సూపి త్వరలో తగ్గించి చీము కారకుండునట్లున్ను విషప్రాణులు ప్రవేశించకుండునట్లున్ను చేసి పుండ్లు స్వస్థపరచును.

'టన్నఫ్యాక్స్' బ్రాండ్
టన్నిక్ అసిడ్ జెల్లి



'TANNAFAX'
BRAND
Tannic Acid Jelly

బరోజ్ వెల్‌కం అండ్ కంపెనీ, లండన్ (ఇంగ్లాండ్) అండ్ బొంబాయి

BURROUGHS WELLCOME & CO., LONDON (ENGLAND) & BOMBAY
(The Wellcome Foundation Ltd.)

పుష్పము మీ అదృష్టమును తెలుపును

ఏదైన పువ్వుపేరు వ్రాసి మీ పేరు, చిరునామాతో మాకు పోస్టుకార్డు పంపండి. రాబోయే 12 నెలలకు మీభవిష్యత్తును గూర్చిన వివరాలతో కవరుసు రూ 1—4—0 కు (తపాలా కర్చులు ప్రత్యేకము) మీకు పంపుతాము. ఆ వివరాలలో అనేకవిషయములతోబాటు ముఖ్యంగా మీ వ్యాపారలాభ నష్టాలు, ఉద్యోగములో అభివృద్ధి, నౌకరీ బదిలీ, పుట్టుక, వివాహము, ఆనందము, శారీరకబాధలు, దుష్టగ్రహబాధలనుండి రక్షింపబడుటకు మార్గము సూచింపబడును. ఒకసారి చూచినచో మా జ్యోస్యపు నిజాయితీ మీకు బుజువు కాగలదు. 6(2—70)

SHREE MAHAVIR SWAMI JYOTISH KARYALAYA,
(A. P. M.) KARTARPUR ((JULLUNDUR)

స్థానిక సంస్థల యెన్నికలు

కాంగ్రెసుఅభ్యర్థుల నిర్ణయం

కార్యక్రమంలో స్వల్పమార్పులు

బెజవాడ, అక్టోబర్ 24: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కంగుల ఓబులరెడ్డిగారు స్థానిక సంస్థలకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమంలో పలువురి కోరికపై యీక్రింది స్వల్ప మార్పులు చేశారు:

కర్నూలు, అనంతపురం, బళ్లారి, దక్షిణ విశాఖజిల్లా కాంగ్రేసుల నిర్ణయాలు 24-10-46 న ప్రకటింపబడదనుచు, చిత్తూరుజిల్లా కాంగ్రెసు నిర్ణయాలు అక్టోబర్ 25 తేదీననుు, నెల్లూరుజిల్లా కాంగ్రెసు నిర్ణయములు అక్టోబర్ 30 తేదీనను ప్రకటించవచ్చును. నెల్లూరుజిల్లా నిర్ణయాలపై అప్పీళ్లు నవంబరు 2 వరకు

మిగతా జిల్లాకాంగ్రెసు నిర్ణయాలపై, అప్పీళ్లను, యిదివరలో ప్రకటించిన తేదులలోపుగనే పది రూపాయల రుసుముతో పాటు రాష్ట్రకాంగ్రెసుసంఘ కార్యాలయమునకుగాక ఆ యా జిల్లాలలోని రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకుగాని, వారిచే నియమింపబడినవారికిగాని, జిల్లా కాంగ్రెసు కార్యాలయములందు దాఖలుచేసుకొనవచ్చును. 25 తేదిలోపు రాష్ట్ర కార్యాలయమునకు అప్పీళ్లు పంపుకొన్నవారు తిరుగ అపీలుపత్రం ప్రత్యేకముగ దాఖలుచేయ నవసరంలేదు. జిల్లా కాంగ్రెసు సంఘాలు అప్పీళ్ల స్వీకరణకు తగు వసతులు కల్పించవలెను.

చిత్తూరుజిల్లా విచారణ యిదివరలో ప్రకటించినట్లు మదనపల్లెలోగాక పాకాలలో జరుగును. తేదులు మార్పులేదు. ఇందలి అంశములనందరు అభ్యర్థులకు జిల్లా కాంగ్రెసు సంఘాలు తెలుపవలెను.

కడపజిల్లా స్థానికసంస్థలు

మ్యునిసిపాల్టీలకు పట్టణసంఘ శిక్షారసులు జిల్లాసంఘమునకు 28 అక్టోబరులోగా జేరాలి. జిల్లా నిర్ణయం అక్టోబరు 31 తేది. అప్పీళ్లు నవంబరు 2 తేదివరకు రాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యవర్గ సభ్యులైన శ్రీ చెన్నారెడ్డిగారికిగాని, వారిచే నియమింపబడిన మరెవ్వరికైనగాని 10 రూ/- రుసుముతో సహా యిచ్చుకొనవలెను. అప్పీళ్ల విచారణరాష్ట్ర సంఘం వారిచే ప్రార్థుటూరులో నవంబరు 5 తేది జరుపబడును. మ్యునిసిపాలిటీలకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయంలో అంత్య నిర్ణయం నవంబరు 9, 10 తేదులలో జరుగును.

జిల్లాబోర్డులకు జిల్లాకమిటీ నిర్ణయాలు నవంబరు 7 న ప్రకటింపబడాలి. వాటిపై అప్పీళ్లు శ్రీ చెన్నారెడ్డిగారికిగాని, వారిచే నియమింపబడు మరెవ్వరికైనగాని రుసుముతో సహా 10 తేది లోపు యిచ్చుకొనవలెను. రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం నవంబరు 11, 12 తేదులలో కడపలో అప్పీళ్ల విచారణ జరుపును. కడప జిల్లా బోర్డులకు కాంగ్రెసు అభ్యర్థుల సికరజాబితా ప్రకటన నవంబరు 15-న జరుగును.

చిత్తూరుజిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం

చిత్తూరు, అక్టోబరు 24: చిత్తూరుజిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గం వారు ఇవ్వాళ ఇక్కడి సమావేశమై జిల్లాబోర్డు ఎన్నికలకూ, చిత్తూరు మునిసిపాలిటీ ఎన్నికలకూ కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించారు. స్వ. వి.

అనంతపురం జిల్లా స్థానికసంస్థల ఎన్నికలు

అనంతపురం, అక్టోబరు 24: అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఈ మధ్య సమావేశమై ఈ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించి రాష్ట్ర సంఘానికి సిఫారసు చేశారు.

కార్మికుల కో ఆపరేటివ్ బస్ కంపెనీ

నెల్లూరు, అక్టోబరు 26: నెల్లూరుజిల్లా లేబర్ యూనియన్ వారు 'కో ఆపరేటివ్ లేబర్ ట్రాన్స్‌పోర్టు' అనే పేరుతో కార్మికుల స్వంతబస్ కంపెనీ పెట్టుటకు నిశ్చయించారు. జిల్లామోటార్ లేబర్ యూనియన్ గౌరవకార్యదర్శి పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డిగారు ఈపనికి ప్రధానవ్యవస్థాపకుడుగా వ్యవహరిస్తున్నారు. ఈకంపెనీకి వాటా విలువ వందరూపాయలు పడివాటాలకంటే ఎవ్వరూ ఎక్కువ కొనకూడదనీ, యూనియన్ సాధారణ, గౌరవ సభ్యులుమాత్రమే వాటాలు చేసుకోవాలనీ కూడా నిర్ణయించారు. ఇంతవరకూ రూ. 28,8000 పేరుధనం వసూలయింది. కంపెనీని రిజిస్టరుచేయవలసిందని కో ఆపరేటివ్ డిపార్టుమెంటుకు దరఖాస్తు పెట్టుకొనడమైనది.

ప్రచార శాఖామంత్రి పర్యటన

సాంఘిక విభేదాల్లు మరవాలని విజ్ఞప్తి

ప్రచారశాఖ హరిజనోద్ధరణ మంత్రి శ్రీ వి. కూర్మయ్యగారు అక్టో 22 వ తేదిని కోనేటిపురం వెళ్లారు. అక్కడ శ్రీ జి. సీతారామశాస్త్రిగారు యితర ప్రముఖ కాంగ్రెసువాదులు పౌరులు వారికి స్వాగతమిచ్చారు. ప్రాతిపదిక విద్యాసీక్షము అనుసరించి జరిగిన ప్రథమ ఆంధ్రజాతీయ పట్ట ప్రదానోత్సవానికి శ్రీ కూర్మయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ యం. వెంకటరెడ్డి యం. ఎల్. ఏ. గారు ప్రాతిపదిక విద్యలో 6 నెలల పాటు ట్రెయినింగు పొందిన 12 మంది స్త్రీలకు 8 మంది పురుషులకు సర్టిఫికేట్లు పంచారు. మంత్రి కూర్మయ్యగారు వారి నందరినీ అభినందిస్తూవారు గ్రామాలకు వెళ్లి జనసామాన్యానికి ప్రయోజన కరమగు విధమున సేవ చేయాలని కుల విభేదాలను వైషమ్యాలను పోగొట్టాలనీ ఉద్బోధించారు.

శ్రీ కూర్మయ్యగారు హరిజన చేరీలలో హరిజనుల సభను జరిపి వారితో యిష్టాగోష్ఠి సలిపారు. రాత్రి 10-30 గంటలకు పాన్నూరు చేరారు.

బాపట్లదగ్గర హరిజనుల ఇబ్బందులు

మంత్రి కూర్మయ్యగారి హామీ

బాపట్ల, అక్టోబరు 24: చెన్నరాష్ట్ర ప్రభుత్వ ప్రచార, సమాచారశాఖ మంత్రి కూర్మయ్యగారు నిన్న నిక్కడికి వచ్చి పుట్టా సుబ్బయ్య, అరుణరావుగార్లతో కలిసి, అప్పికట్లగ్రామం నుంచి బహిష్కరింపబడి ఈ వూరి సరిహద్దుల్లో పల్లె ఏర్పరుచుకొని ఉంటున్న హరిజనులను కలుసుకొన్నారు. హరిజనులు మంత్రిగారికి కష్టనిష్ఠురాలు తెలుపుకొన్నారు. ఇప్పుడు తాము నివసిస్తున్న స్థలం ప్రభుత్వం దనీ, వ్యవసాయ కళాశాల ఫారం కోసం అవుసరమని ప్రభుత్వం తాఖీదు ఇచ్చినప్పుడు ఇక్కణ్ణించి వెళ్లిపోవలసివున్నదనీ, తాము నివసించుటకు ప్రదేశమూ, జీవించేందుకు పొలాలు ఏర్పాటు చేయించవలెనని విన్నవించారు. మంత్రిగారు తప్పక అవసరమైన సహాయం చేస్తామని వాగ్దానంచేశారు. స్వ. వి.

రాజమండ్రి, అక్టోబరు 26: అఖిల భారత వ్యాయామమండలి స్థాయిసంఘానికి చెన్నరాష్ట్ర ప్రతినిధిగా, స్థానిక గౌతమీ వ్యాయామ కళాశాల స్థాపకులయిన చిలుకూరి వెంకట్రావుగారు ఎన్నిక అయారు. స్వ. వి.

అ. భా. ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు దినోత్సవాలు

సి. వి. కె. రావుగారి ప్రకటన

7 లక్షలకుపైగా కార్మిక సభ్యులు గలిగిన ట్రేడ్‌యూనియనకు ప్రాతినిధ్యం వహించేసంస్థ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు. ఈ సంస్థనాయకులు అన్ని పార్టీలకు చెందినప్పటికీ ఉద్యమం ఐక్యతను కాపాడుతూ కార్మికవర్గ హక్కులను నిలబెట్టుటకై కృషిచేస్తున్నారు. ఈ సంస్థకు అక్టోబరు 31-న 25 సంవత్సరాలు నిండుతవి. ఏ పార్టీకి చెందినప్పటికీ కార్మిక ప్రాతినిధ్యము గలిగిన ప్రతి ట్రేడ్‌యూనియను ఆరోజున అన్ని చోట్లా సభలు, ఊరేగింపులు జరపాలి. సభల్లో కార్మికవర్గహక్కులను బలపరస్తూ తీర్మానాలు చేయాలి. కార్మికుల జీవిత హక్కులను కాపాడేశాసనాలు కోరాలి.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

అకడమిక్ కౌన్సిల్, సెనేట్ సమావేశాలు

వాల్తేరు, అక్టోబరు 26: ఆంధ్రవిశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిలు సమావేశం డిసెంబరు 12 నా, సెనేట్ సమావేశం డిశెంబర్ 13 నా జరుగుతవనీ, అకడమిక్ కౌన్సిల్ సమావేశానికి తీర్మానాలు పంపదలచిన సభ్యులు నవంబరు 11 లోగానూ, సెనేట్ సమావేశానికి పంపదలచిన సభ్యులు నవంబర్ 12 లోగానూ, రిజిస్ట్రారుకు అందేటట్లు పంపాలనీ- రిజిస్ట్రారు కె. వి. గోపాలస్వామిగారు ప్రకటించారు.

ఆజాద్‌హిందుప్రభుత్వస్థాపన దినోత్సవాలు

అలిండియా ఫార్వర్డుబ్లాకువారి ఆదేశానుసారం అక్టోబరు 21-న ఆంధ్రదేశంలో అనేకచోట ఆజాద్ హిందు ప్రభుత్వస్థాపన దినోత్సవాలు జరిగినవి. నేతాజీ సుభాషచంద్రబోసుపటం ఊరేగింపు బహిరంగసభలూ, కార్యక్రమంలో ప్రధానస్థానం వహించినవి. స్థానిక ప్రముఖులు ఆజాద్ హింద్ ప్రభుత్వచరిత్రనూ, ఫౌజ్ చరిత్రనూ ప్రజలకు వివరించారు.

వంశధారప్రాజెక్టు అవశ్యకత

వారణాసి, అక్టో 24: నాలుగురోజులనాడు ఈ గ్రామంలో ఈ చుట్టుపట్ల 50 గ్రామాలవారు డి. వి. జి. కాం. కార్యదర్శి శ్రీ హరిహరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ చేశారు. వంశధార ప్రాజెక్టు ఆవశ్యకతను గురించి పలువురు ఉపన్యసించారు. రొక్కం వేంకటఅప్పారావు దొరగారు అధ్యక్షులుగా, మోకంగి సన్యాసిశ్రేష్ఠిగారు కార్యదర్శిగా ఒక ఇరిగేషన్ కమిటీ ఏర్పాటయినది.

YOUR Annual directions FOR 1947
BASED ON YOUR BIRTH SIGN, YOUR READING GIVES MONTHLY & WEEKLY FORECASTS WITH ACTUAL EVENTS AND EXACT DATES ON YOUR....
PROFESSION - FINANCE - HEALTH. HOME - LOVE - MARRIAGE - TRAVELS. LUCKY DAYS - NUMBERS - COLOURS - STONES ETC. WITH MOONTABLE GUIDE FOR EVERY DAY OF 1947 NEATLY PRINTED
PRICE Rs. 3
ONLY BY M.O. OR V.P.
Send your birth date to
Prof. SEKHAR ELLORE

ఏ పౌచిరడాలు
ప్రస్తుత ధరలు

నెంబరు	గ్రోసు ఖరీదు
000.00.0.1.2.3	అ. 12/-
4, 5, 6	రు. 1-0
7, 8, 9	రు. 1/12
6, 7 (షార్టు)	రు. 1-0
8, 9 (షార్టు)	రు. 1-4
14.15.16.17.18.19.20 (పెద్దవి మాత్రవిరడాలు)	రు. 5-4

కనీసము రు 10/-లకు ఆర్డరు యివ్వవలెను. పెట్టెవరి ఉచితము. ప్రాతిమ్ము ఏజంట్లకు ప్రత్యేక రేట్లు. కాబలు యింగ్లీషులో వ్రాయవలెను.
COCHIN TRADING CO.,
Post Box 7803, CALCUTTA.

PHYNAZOL



The Ideal
SOLID DISINFECTANT

ఇండ్లు, ఆసుపత్రులు, ఆఫీసులు, ప్యాక్టరీలు, సినిమాలు, హోటళ్లు మొదలైనవాటిలో ఉపయోగించుటకు ఫినజాల్ ఆదర్శప్రాయమైనది. అన్నిరకముల క్రిములు పురుగులు, కీటకములు, బొద్దింకలకును ప్రాణకంటకమైనది. ద్రవరూపమైన ఏ క్రిమినంహారికన్నను ఫినజాల్ 50 ఇంతలు తక్కువ స్థలములో ఇమిడుచున్నదై చేరవేయుటకు సులభమైనది. పిటిలో తేలికగా కరుగును, చక్కని వాసన కలది.

బెంగుళూరునందలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్తువారి బాక్టీరియాలజికల్ శాఖవారిచే ఫినజాల్ సరీడింపబడి సంతృప్తికరమైనదని నిర్ధారై చేయబడి ఎది. ఆర్.దర్జియు. కోఎఫిషియంటు (R.W.Co-efficient) 5 నుంచి 6 లోపునుండి స్టేబిల్ ఘన్నుగా నున్నది.

వివరములకు :
INDIA WATERPROOFING & DYEING WORKS

ఉజ్వలమైన సతీత్వము

పండితశ్రీ డి. గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయరోగ నివారిణి.

అరుణ బుతు దోషములను పోగొట్టి పరిపూర్ణ స్త్రీత్వమును ప్రసాదించగల స్వయం సంపూర్ణమగు ఔషధము. అట్టిదానిని విడువక సేవించినట్లయితే, మిమ్ము ఆరోగ్యవంతులను జేయుటయేగాక, మీ జీవన పరమావధి యగు ఆనందానందమును తప్పక యొసగును.

ఆయుర్వేదాశ్రమం, లిమిటెడ్
టి-నగర్.... మద్రాసు.
EASTERNS 576.

ప్రకటన

నాణ్యమైన- పందుకొబ్బరికాయలు మేలురకం జీడిపిక్కలు బాహుళ్యంగా కొరకును. సరుకు పూచీగా సరఫరా చేయబడును. ఖాతాదారులకు ప్రత్యేక సదుపాయములు. వివరములకు :

ఉద్దానం కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్,
కంచిలి. (విశాఖపట్నంజిల్లా.)

అసలు
చిత్రకోట్ - అస్థమా - స్పెసిఫిక్
(రిజిస్టర్డు)

మిక్కిలి శక్తిమంతమైనది. 9-11-46 పూర్తిమనాడు ఒక్కమోతాదు పుచ్చుకొన్న పుట్టసం నయమగును. వెల పోస్టేజితో మోతాదు 1 కి రూ. 3-8 0.
వెంటనే ఇంగ్లీషులో వ్రాయుడు.
Manager, SHUBH CHINTAK KARYALAYA,
Chitrakot (Bisi. Barda) U. P.

తంతివిలాసము:—"GAIN" TRICHY Dated 16—10—46 Factory:—"RANGOON"

RANGOON BURMA STAR CHEMICAL DIAMONDS
(R E G D.)

TRADE MARK — PRICE — SEALED RANGOON CHEMICAL DIAMONDS RANGOON CHEMICAL DIAMONDS REGD. — LIST — Proprietor A. K. Chetty

A. Kamakshi Chetty, Jeweller, : : TRICHINOPOLY.
ఎ. కామాక్షి శెట్టి, సరాబు అండ్ నగలు వ్యాపారం, తిరుచినాపల్లి.

Sizes Per Rate	Rangoon Burma Star Diamonds	Special Quality	First Quality	Second Quality
3 — 4 Per 100	115 0 0	81 0 0	71 0 0	65 0 0
5 — 6 ,,	100 0 0	75 0 0	65 0 0	55 0 0
7 — 8 ,,	85 0 0	63 0 0	53 0 0	46 0 0
9 — 10 ,,	80 0 0	56 0 0	46 0 0	41 0 0
11 — 20 ,,	65 0 0	46 0 0	35 0 0	30 0 0
21 — 30 ,,	55 0 0	35 0 0	30 0 0	25 0 0

PROMPT ATTENTION SHALL BE PAID TO V. P. P. ORDERS. RATES SUBJECT TO FLUCTUATIONS

వి. పి. ఆర్డరులన్ని అప్పుడప్పుడే గమనింపబడును. బజారుధరలు ప్రకారం ధరలు మార్చబడును.

తమరు పరాకు చిత్రగిస్తున్నారు



..."సిజర్స్ సిగరెట్లు శ్రాంతికపోవడంలేదు. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవారు రందరికీ అవి సంవత్సరాలనుండి అత్యంతప్రియంగా వున్నవి — "సిజర్సు" కాల్చకుండా వుండకోవడం మంచి సిగరెట్లని వారికి తెలుసును."

10 సిగరెట్లు 4 అణాలు

మరిన్ని స్థానికముగానూ రాత్రియందుగానూ పన్ను అమలు వున్నచోట అదనపు పన్ను.

WILLS'S SCISSORS CIGARETTES

S/160

కూడ బెట్టవద్దు

కూడబెట్టడం స్వార్థమైనపని. అది అస్వాభావికమూ, కృత్రిమమూ అయిన లేమిని కలిగించి, నరులను పెంచివేసి ఇబ్బంది ఏమాత్రమూ పడలేనివారికి బాధ కలిగిస్తుందిముఖ్యంగారోజూ కావలసిన 501 సబ్బువంటి ముఖ్యవస్తువులలో.



501 సబ్బులు

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

ఆంధ్ర రహట్ 60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



బలిష్టమైన పనిముట్లు! హెచ్చు మన్నిక!

చక్కనిపనితనము! ఖర్చులేని నడక!! సరళమైన ధర!!!

జరీబు వ్యవసాయదారులకు నారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును యెంతతోట బావులలోనుంచి యైనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా ఆనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెడ్లుగాని, దున్నపోతులుగాని పని చేయుటవల్ల మూడు మోటల నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను నడుపుటకు ప్రతిరోజు కిరసనాయిలు బ్రిక్షేటింగు ఆయిల్ మొదలగు ఇతరఖర్చులు ఏమిన్నీ కావు. సామాన్యులు యావత్తు బలిష్టమైన స్టీలు యాంగ్లర్సుతోను, షాఫ్టింగులతోను తయారుచేయబడినవి. కాండ్లిరిపేరుఖర్చులు అనవసరము. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 గాలనుల తొక్కెనలు బావి లోతునుబట్టి యియ్యబడును. నాలుగుజతల యెద్దులతో రోడు నాలుగుమోటల నీళ్లు రెండు యెద్దులతోనే వచ్చును.

మాన్యుఫాక్చరర్సు:

డైమెండు మెషీనరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.

ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.

జి. సుబ్బరాజు, మేనేజరు, వై. ఎం. & సన్సు, హార్కుర్రోడు, బెజవాడ.

లోకల్ డీలర్సు:—ది జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. మూగ్నెట్ హౌస్, మౌంట్‌రోడ్, మద్రాసు, మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.

Ex 755

రాష్ట్ర వార్తలు

కస్తూరిబా స్మారక పఠనమందిరం

విజయనగరం, అక్టోబర్ 17: స్థానిక కస్తూరిబా స్మారక పఠనమందిర కార్యవర్గ సభ్యులు సమావేశమై కె. సత్యనారాయణశాస్త్రిగారిని అధ్యక్షులుగా, పూసర్ల సన్యాసిశెట్టిగారిని ఉపాధ్యక్షులుగా, సుకుజాడ సూర్యనారాయణమూర్తిగారిని ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీ రామారావు, ఢిల్లీ లక్ష్మణరావుగార్లను సహాయ కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

సేవాసంఘాలస్థాపన

చిత్తూరు, అక్టోబరు 25: చిత్తూరుజిల్లా రైతుకాంగ్రెసు అధ్యక్షులు పి. రాజగోపాల్ నాయుడు, చిత్తూరువిద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులు ఆదినారాయణస్వామి గార్లు బంగారుపాళ్యం తాలూకాలో పర్యటనం గావించి రైతుల కష్టాలనుగూర్చి తెలిసికొన్నారు.

కులూర్పల్లె, పేరయ్యగారిపల్లె, భీమసేని వారిపల్లె, పొలకలయెల్లంపల్లె, నాంపల్లె గ్రామాలలో కాంగ్రెసు సేవాసంఘాలను స్థాపించారు. ఈ సేవాసంఘాలలో సుమారు 300 మంది యువకులు చేరారు. వారందఱూ నిర్మాణకార్యక్రమమును కొనసాగించటానికి దీక్షపూనారు.

త్యాగరాజ శతవార్షికోత్సవం

బందరు, అక్టోబర్ 25: స్థానిక శ్రీత్యాగరాజ సద్గురు సమాధి వారు జనవరి నెల ప్రారంభంనుంచీ నూరు రోజులు త్యాగరాజస్వామివారి శతవార్షికోత్సవం జరుపుటకున్ను, సంగీత కళాశాలాది భవనములు నిర్మాణమునకు లక్షరూపాయలు సమకూర్చుటకున్ను, తీర్మానించినారు. ఇందుకు ఏర్పాటుచేసిన ఉపసంఘములో మునిసిపల్ చైర్మన్ వి. రమణయ్యనాయుడు, బి. నారాయణస్వామినాయుడు, వట్టూరి సుబ్బారావు, వడ్లమన్నాటి సీతారామారావు, కె. ఎస్. గిరి మొదలైనవారు సభ్యులుగా ఉన్నారు.

హిందూస్థానీ ప్రేమీమండలి

పులివెందుల, అక్టోబరు 25: స్థానిక హిందూస్థానీ ప్రేమీమండలికి ఈ సంవత్సరం అధ్యక్షుడుగా కొనగోలు శ్రీనివాసరావుగారినీ, ఉపాధ్యక్షుడుగా డాక్టర్ డి. నరసింహారెడ్డిగారిని, కార్యదర్శిగా పి. లక్ష్మీరెడ్డిగారిని, సహాయ కార్యదర్శి, కోశాధికారి పదవులకు యెద్దుల శౌరిరెడ్డిగారినీ ఎన్నుకొనడమైనది.

సారస్వత పరిషత్తు

పాలకొల్లు, అక్టోబరు 26: ఈ పురిలోని సారస్వతాభిమానులు కొందరు ఈ మధ్య సారస్వత పరిషత్తు ఏర్పాటు చేశారు. ఈ పరిషత్తుకు అధ్యక్షుడుగా దేవమంత్రి గోపాలరావుగారినీ, ఉపాధ్యక్షుడుగా మత్స సుబ్బారాయుడుగారినీ, సంయుక్త కార్యదర్శులుగా నందుల శేషగిరిశర్మ, సుబ్రహ్మణ్యంగార్లనూ, కోశాధికారిగా జుక్కల జగన్నాథంగారినీ ఎన్నుకొన్నారు.

కృష్ణాజిల్లా గ్రంథాలయసంఘం

బందరు, అక్టోబరు 26: కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘ మహాజనసభ ఈ మధ్య పెదపూడిలో టి. రామచంద్రరావుగారి అధ్యక్షతను జరిగినది. ఈ సంవత్సరం వారినే అధ్యక్షులుగానూ, ఎ. రామచంద్రరావుగారిని కార్యదర్శిగానూ ఎన్నుకొనడమైనది. ఇంటర్మీడియేట్ పరీక్షకు గ్రంథాలయ శాస్త్రము, నిర్వహణములు విచ్ఛిన్న సమయములుగా నిర్ణయించాలనీ, ఇందుకొక శిక్షణ కళాశాలను ఏర్పరచాలనీ, మొదలైన తీర్మానాలు చేశారు.

చాపిరిగ్రామ కాంగ్రెస్

చాపిరి, అక్టోబరు 25: కల్యాణదుర్గం తాలూకా చాపిగ్రామ కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షుడుగా శతాతురప్పగారినీ, కార్యదర్శిగా శ్రీ వి. గోవిందప్పగారినీ, కార్యవర్గ సభ్యులుగా లింగం తిమ్మప్ప, ఈశ్వరరెడ్డి, కె. చిన తిమ్మప్ప, కర్ణం శ్రీనివాసమూర్తి, కంసల రంగప్పగార్లను ఎన్నుకొనడమైనది.

దుంపగడప గ్రామ కాంగ్రెస్

దుంపగడప, అక్టోబరు 25: ఈ గ్రామ కాంగ్రెస్ సంఘానికి పెన్నమరాజు వెంకటరాజుగారిని అధ్యక్షుడుగానూ, రుద్దరాజ వెంకటరాజుగారిని కార్యదర్శిగానూ ఎన్నుకొన్నారు.

వంకమర్రిగ్రామ కాంగ్రెస్

వంకమర్రి, అక్టోబరు 25: ఈ గ్రామ కాంగ్రెస్ సంఘానికి ప్రతాపం సుబ్బయ్యగారిని అధ్యక్షులుగా, కాశి సుబ్బయ్యగారిని ప్రధాన కార్యదర్శిగా, సుబ్బారెడ్డిగారిని సహాయ కార్యదర్శిగా ఎన్నుకొనడమైనది.

కవులకుంట్ల గ్రామ కాంగ్రెస్

కవులకుంట్ల, అక్టోబరు 26: బద్వేలు తాలూకాలోని ఈ గ్రామ కాంగ్రెసు సంఘానికి గొట్టెముక్కల రామశాస్త్రిగారిని అధ్యక్షులుగానూ, కల్లూరు జూకిరామాంజిగారిని ఉపాధ్యక్షులుగానూ, చాటకోరు తిమ్మేశ్రేష్ఠిగారిని కార్యదర్శిగానూ ఎన్నుకొన్నారు.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

బెజవాడ, అక్టోబరు 26: ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం రాజోలులో ఈనెల 31-వ తేదీన జరుగుతుందని కార్యదర్శి రామకుమారవర్మగారు తెలియచేస్తున్నారు.

తూ. గో. జిల్లా యువజన కాంగ్రెస్ వర్కర్ల సమావేశం

రాజోలు, అక్టోబర్ 25: తూర్పు గోదావరి జిల్లా యువజన కాంగ్రెస్ వర్కర్ల సమావేశం ఈనెల 31 వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజోలులో జరుగుతుందనీ, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులూ, జిల్లా వర్కర్లూ ఇదే ఆహ్వానంగా ఎంచి రావలసిందనీ, కన్వీనరు గోపరాజు సుందరరావుగారు వ్రాశారు.

నిడదవోలు యువజన కాంగ్రెసు

నిడదవోలు, అక్టోబరు 25: స్థానిక యువజన కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఈ మధ్య శ్రీ గోపరాజు వెంకటానందంగారి అధ్యక్షతను జరిగెను.

షేక్ నాగూరుసాహెబుగారిని అధ్యక్షుడుగా, యిలపకుర్తి నారాయణమూర్తిగారిని కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

రాష్ట్రకాంగ్రెసుసంఘంవారు యువజన కాంగ్రెసును సోదరసంఘముగా గుర్తించకపోయినందుకు విచారము తెలుపుతూ, యీ సంఘమును గుర్తించవలసినదిగా కోరుతూనూ, ఒంగోలు మెయిలు ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబములకు సంతాపమును తెలియజేస్తూనూ, శ్రీ నిడదవోలు వెంకట్రావుగారు చనిపోయినందున వారికుటుంబమునకు సానుభూతి తెలియజేస్తూనూ, తూర్పుబెంగాలులో జరుగుచున్న దారుణదోపిడీ హత్యాకాండలను నిరసిస్తూ అందుకు గురి అయినబాధితులకు తమసానుభూతి తెలియజేస్తూ, వెంటనే ఆ హత్యాకాండను ఆపుచేయవలసినదిగా తాత్కాలిక ప్రభుత్వాన్ని, కోరుతూనూ తీర్మానాలు చేశారు.

ఆంధ్రరాష్ట్ర అర్చకమహాసభ

తెనాలి, అక్టోబరు 26: ఆంధ్రరాష్ట్ర అర్చకమహాసభ నవంబర్ 10 న గుంటూరులో జరుగుతుందనీ, కొండా వెంకటప్పయ్యపంతులుగారు అధ్యక్షత వహిస్తారనీ, కడప కోటిరెడ్డిగారు ప్రారంభిస్తారనీ, ఆహ్వాన సంఘ కార్యదర్శి దేవి రంగనాథాచార్యులుగారు తెలియచేస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర అర్చక యువజన కాంగ్రెస్ మహాసభకూడా అదేరోజున శ్రీమతి కడప రామసుబ్బమ్మగారి అధ్యక్షతను జరుగుతుందనీ, ఆసభను బి. ఎస్. మూర్తిగారు ప్రారంభిస్తారనీకూడా రంగనాథాచార్యులుగారు వ్రాస్తున్నారు.

హరిజన దేవాలయ ప్రవేశ ప్రచార సభ

విజయనగరం, అక్టోబర్ 25: స్థానిక హరిజనులు శ్రీ దేవులపల్లి గణపతిరావుగారి అధ్యక్షతను సభజరిపి, విజయనగరం మహారాజావారి దేవాలయాలలో హరిజనులకు ప్రవేశమిప్పించుటకు కృషిచేస్తున్న విశాఖపట్టణ ప్రేమసమాజంవారికి సర్వవిధాల తోడ్పడుటకు నిర్ణయించారు.

ఆంధ్రవైద్యుల 13 వ మహాసభ

ఏలూరు, అక్టోబరు 26: ఆంధ్రవైద్యుల 13 వ మహాసభ ఏలూరులో నవంబర్ 16, 17 తేదీలలో జరుగుతుందనీ, అల్లోపతీ వైద్యవృత్తిలో వున్న వారందరూ సభకు రావాలనీ, సభలో చదువనూ, సంచికలో ప్రచురించనూ ఉద్దేశించిన వ్యాసములనూ ప్రతిపాదించదలిచిన తీర్మానాలనూ నవంబర్ 1 లోగా మహాసభ ప్రధాన కార్యదర్శికి అందచేయాలనీ ఆహ్వాన సంఘాధ్యక్షుడు వి. వెంకటరత్నంగారు ప్రకటించారు.

ఉ. వి. జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయుల మహాసభ

చీరాల, అక్టోబరు 24: ఉత్తర విశాఖ జిల్లా ప్రాథమికోపాధ్యాయుల ద్వితీయ మహాసభ నరసన్నపేటలో 1 నవంబర్ 5, 6 తేదీలలో జరుగుతుంది. బి. ఎస్. మూర్తిగారు అధ్యక్షత వహిస్తారు. ఆర్. సుబ్బయ్యగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

గుంటూరుజిల్లా రైతుసంఘం

గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం ఈ నెల 30-వ తేదీ బుధవారం 8 గంటలకు జిల్లా రైతు సంఘ కార్యాలయంలో జరుగుతుందని అధ్యక్షుడు కొల్లా వెంకయ్యగారు ప్రకటించారు.

బాపట్ల పొగాకు కంపెనివారల మహాసభ

బాపట్ల, అక్టోబర్ 24: స్థానికపొగాకు కంపెనీ పనివారల మహాసభ ఈమధ్య శ్రీ పి. ఆర్. కె. శర్మగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ వెలగపూడి కృష్ణమూర్తిగారు ప్రతినిధులకు స్వాగత మిచ్చారు. పని వాండ్లసంఘాలు ఏర్పాటు చేసుకోవలసిన ఆవశ్యకతనూ, చేసుకొంటే ఉండే ఉపయోగాలనూ గురించి నాయకులు ఉపన్యాసాలు చేశారు. (స్వ. వి.)

దివితాలూకా గ్రామోద్యోగుల సభ

బందరు, అక్టోబరు 25: దివితాలూకా గ్రామోద్యోగీయుల సంఘసమావేశము ఈ మధ్య పెదపూడిలో జరిగింది. ప్రభుత్వము వారు తాత్కాలికముగా గ్రామోద్యోగీయుల వేతనములు పెంచినందుల కభినందించుచూ వేతనాభివృద్ధి విషయములో తిరిగి ఆలోచించవలసినదిగా కోరుచూ తీర్మానించారు. స్వ. వి.

తంగిరాల రాఘవరావుగారి సంచారం

చిర్కాలోల్, అక్టోబరు 24: మన్న రాష్ట్రప్రభుత్వ అభివృద్ధిశాఖ అసిస్టెంటు కమిషనరు తంగిరాల రాఘవరావుగారు గతవారంలో తుని ఫిర్కాలో సంచారం చేసి, ఈవారం పెందుర్తిఫిర్కా గార ఫిర్కాలలో సంచారం చేయడానికి వచ్చారు. సంచారంలో వీరితో ఆయా ప్రాంతాల స్థానికాధికారులూ, కాంగ్రెసునాయకులూ కూడా పాల్గొంటున్నారు. వెళ్లినచోట నల్లా గ్రామాభివృద్ధి, ఖద్దరు స్కీముల లక్ష్యాన్ని ప్రయోజనాలను వివరించి చెపుతున్నారు.



అత్యంతముగా అలసిపోతున్నామంటే నరములబలుత్వంతగ్గి పోతున్నదనిన్ని, అందువల్ల నీ శరీరదార్ఢ్యం భగ్నం కాబోవుచున్నదనిన్నీ అర్థం. ప్రకృతి దేవత ప్రసాదించిన అత్యుత్తమ చికిత్సౌషధమున్ను, బలవర్ధకమున్ను, శాస్త్ర ప్రకారం తయారు చేయబడినదిన్నీ అయిన ఓంపోనాను సేవించి ఆ ఆపాయమునుంచి తప్పించుకొనుడు. అది నీ శరీరపు ప్రతినాళంలోకి, నరంలోకి, కండలోకి క్రొత్త జీవనమును, విస్తారం శక్తిని ప్రసాదిస్తుంది. అందువల్ల నీ బలము, సామర్థ్యము పదిరెట్లు హెచ్చవును.

ఇంత్వైరీలు: తపాల్ పెట్టె నెం. 250. మద్రాస్. ప్రధాన కెమిస్టులు, డ్రగ్గిస్టులందరివద్దను లభించును.

ఓంపోనా

టానిమ్

నరముల బలగమృద్ధము జేయును

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన బేవిళ్లవలన ఆకలి తగ్గుట, విశేషనిద్రకము, పసరు, పండ్లు పుచ్చుట అను అనేకబాధలు పడుదురు. వీటి అన్నింటికికారణము గర్భములోని బిడ్డయొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's milk of Magnesia వా) నవలసినదని డాక్టర్లుగట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న ఆమ్లంను (Acid) కడుపులో అపాయకరమైన ఏవిధమగు వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టించివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేగులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించుమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెరుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లి యొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచిదుకాణములలోను కెమిస్టులవద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను దొరకగలదు. మంచి వాసనగల మాత్రలుకూడా దొరుకును. ముఖ్యముగా గర్భిణులకు చెక్కుచవ ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయి వికారములను కట్టించును. V-33.

మంచి అవకాశము

అఫర్లు కోరబడుచున్నవి

45 గాలన్ల కెపాసిటీగల నిజమైన జర్మన్‌రకపు R/R పీపాలు (స్పెషల్‌టైప్ ల్యూబ్రికేటింగు ఆయిల్ డ్రమ్ములు) కొచ్చిన్, మద్రాసు, బెజవాడలకు అఫర్లు కోరబడుచున్నవి.

COOCH BEHAR INDUSTRIES LTD:,

174, Harrison Road, Calcutta.

నిదర్శనాలు చూడడం ఆరోగ్యానికి భంగం. డబ్బు దండగ. జలుబు దగ్గులకు అమోఘమైన నివారిణి **టుసనాల్** అనేక మంది యీ మందును వాడి సులభముగా రోగవిముక్తులైనారు. వీరి సలహాను అనుసరించండి.

TUSSANOL For COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

తిరిగి ఉజ్జ్వలమైన ఆరోగ్యమును శీఘ్రపరుచుము

నమ్మకమైన ఈ టానిక్కుతో ఆకలిని తిరిగి కలుగజేయుము, జవసత్వములను తిరిగి నిర్మించుము.

మీ శరీరమును బలహీన స్థితిలో వుంచవద్దు. బలము నిరోధక శక్తి ఉడిగి నప్పుడు, మీరు వ్యాధులకు సులభముగా లోనయ్యెదరు. సరిగా చేరిక కలిగి ఆరోగ్యమును నిర్మించు శక్తిగల వాటర్బరీస్ కాంపౌండుతో మీ ఆరోగ్యమును తిరిగినిర్మించుకొనుము. ఉజ్జ్వలమైన ఆరోగ్యమునకు అవసరమైన జీవన శక్తిని, నిరోధక శక్తిని కలిగించుటకు, కోల్పడునని అది రుజువు చేయబడినటానిక్కు.

భోజనము తరువాత, ప్రతిసారి వాటర్బరీస్ కాంపౌండును వాడి, మీ ఆరోగ్యం యెంత సుఖకరంగా వుందునో చూడుడు.

నేడే వాటర్బరీస్ కాంపౌండు తీసికొనుడు.

వాటర్బరీస్ కాంపౌండు

మిమ్ము దృఢముగా నుంచును.

సర్వకాలములందు సేవించదగును మైలోను వాడుడు

బలహీనులకు, తిరిగి ఆరోగ్యమును పొందుటకు మరియు శరీరపుష్టి కావలసినవారందరకు బలము నిచ్చు ఆహారము. "మైలో"ను మించినది మరేదియు లేదు.

MILO

ఒక బలవర్ధకాహారము

నేసిల్స్ వారి తయారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.